2nd pages.qxd 4/26/2025 7:48 PM Page 1

Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
రాజమండ్రి, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.
పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 179 విశాఖపట్నం, 27 ఏప్రిల్ 2025 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నుముక

### మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా

### మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు



**ఎచ్చెర్ల, (విశాఖ సమాచారమ్):-** మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్డీయే ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకార భరోసా పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట విరామ సమయానికి సంబంధించి భృతి కింద ఒక్కో కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. మొత్తం రూ. 259 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

హైదరాబాద్ వెళ్లినా.. ఢిల్లీ వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. ఆర్మీలో ఎక్కువ పని చేసేవారు ఇక్కడి వారే. 26 జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం శ్రీకాకుళం జిల్లాదే. ఈ జిల్లాలో తెలివితేటలు, నాయకత్వానికి కొదవలేదు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశాను. నేనూ బటన్ నొక్కవచ్చు.. కానీ, మీ కష్టాలు తెలుసుకునేందుకే వచ్చా. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి. ప్రజల ఆదాయం పెంచాలి. ప్రజల జీవనప్రమాణాలను మెరుగుపరచాలి. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతాం. గత ప్రభుత్వ హయాంలో రూ. 10లక్షల కోట్లు అప్పులు చేశారు. వాటితో ఏం చేశారో లెక్కలు కూడా లేవు. గతంలో ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి నీళ్లు సాధించారు. ఎంపీ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఇప్పుడు భోగాపురం విమానాశ్రయం పూర్తికాబోతోంది. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29శాతం ఏపీ నుంచే ఉంటుంది. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. మత్స్యకారుల పిల్లల్ని బాగా చదివించే బాధ్యత తీసుకుంటాం. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశాం. ఎచ్చర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. స్థానిక ఉద్యోగాలు ఈ ప్రాంత వాసులకే వచ్చేలా చర్యలు తీసుకుంటాం" అని చంద్రబాబు అన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం

శ్రీకాకుళం పర్యటనలో భాగంగా శనివారం ఉదయం విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలుకుతున్న విశాఖ జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు



**విశాఖపట్టణం, (విశాఖ సమాచారమ్):-** శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెంలో జరగనున్న మత్స్యకార సేవలో పథకం కింద వేట నిషేధకాల భృతి నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం వాయుమార్గం ద్వారా విశాఖ పట్టణం విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానిక నేతల నుంచి అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్, జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ప్రభుత్వ విప్ లు గణబాబు, వేపాడ ...(మిగతా 2లో)

## రేపటిలోగా వెళ్లిపోండి.. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు నోటీసులు

**హైదరాబాద్:** కేంద్ర హోంశాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటున్నట్లు గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించారు.

## జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం తీర్మానానికి 74 మంది సభ్యుల మద్దతు

### విశాఖ జిల్లా కలెక్టర్, ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో డిప్యూటీ మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజరయ్యారని, ఎక్స్ అఫీషియో ...(మిగతా 2లో)



## పోలీసు కేసులు ప్రజాదరణను దూరం చేయలేవు!

**అమరావతి :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్‌సీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఒక వ్యాఖ్య చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ఏమవుతుందని ప్రశ్నించారు. జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచి వేయలేరని ఆయన స్పష్టం చేశారు. గతంలో తనను 16 నెలలు జైలులో పెట్టారని, పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో పార్టీ ఉందని, ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారని పేర్కొన్నారు. ...(మిగతా 2లో)




## రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ

యువత దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొన్నప్పుడు, దేశం వేగవంతమైన అభివృద్ధిని అనుభవిస్తుంది మరియు ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతుంది: ప్రధానమంత్రి

278 నియామక పత్రాలను విశాఖపట్నంలో 15వ రోజ్‌గార్ మేళాలో పంపిణీ చేసిన కేంద్ర పౌర విమానయాన మంత్రి

యువత దేశ నిర్మాణానికి సహకరించాలి - రామ్మోహన్ నాయుడు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రోజ్‌గార్ మేళాలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాలు మరియు సంస్థలలో కొత్తగా నియమితులైన 51,000 కి పైగా ...(మిగతా 2లో)

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

### ఎదురు కాల్పుల్లో 28 మంది మావోల హతం?



**ములుగు :** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి ...(మిగతా 2లో)

## ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ఖ్యాతి సాధించాలి

అత్యుత్తమ బోధనా విధానాలను అమలు చేయండి

రాష్ట్రానికి విలువైన ఆభరణంగా ఏయూ నిలుస్తోంది

నగర పోలీస్ కమిషనర్ శంకబ్రతా బాగ్చి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్రానికి తలమానికంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం నిలుస్తుందని, ఇది అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి సాధించాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రతా బాగ్చి అన్నారు. ఈరోజు ఉదయం ఆంధ్ర విశ్వ విద్యాలయం పరిపాలనా భవనం వద్ద శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక బెలూన్ ను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న అత్యుత్తమ బోధనా విధానాలను ఆంధ్ర ...(మిగతా 2లో)

## అహ్మదాబాద్‌లో పోలీసుల స్పృత గాలింపు

### 400 మందికి పైగా అనుమానాస్పదుల గుర్తింపు

### వారిలో 127మంది అక్రమ బంగ్లాదేశీయులు



**గాంధీనగర్ :** జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో భారత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరవ్యాప్తంగా శనివారం క్రైమ్ బ్రాంచ్ అధ్వర్యంలో ముమ్మర తనిఖీలు, సోదాలు నిర్వహించింది. అందులోభాగంగా 400 మందికి పైగా అనుమానాస్పద వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ...(మిగతా 2లో)

# ఉగ్రవాదాన్ని సమైక్యంగా ఎదుర్కోవాలి: రాహుల్



ఉగ్రదాడిలో గాయపడిన వ్యక్తిని పరామర్శిస్తున్న రాహుల్

**శ్రీనగర్:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, దీనిపై కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకున్నా తామంతా మద్దతిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తెలిపారు. ఉగ్రవాదాన్ని ఓడించాలంటే ఈ సమయంలో భారతీయులందరూ ఏకమై ఉండటం అత్యవసరమన్నారు. శుక్రవారం శ్రీనగర్‌లో ఉగ్రదాడి బాధితులను రాహుల్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "సమాజాన్ని విభజించడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే పహల్గాం దాడి ఉద్దేశం. ఏం జరుగుతోందో తెలుసుకోడానికి, సహాయం చేయడానికే నేను ఇక్కడికి వచ్చా. ఈ ఉగ్రచర్యను జమ్మూకశ్మీర్ ప్రజలందరూ ఖండించడం ద్వారా దేశానికి అండగా నిలిచారు. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందినవారిపై దాడులు జరగడం అత్యంత బాధాకరం. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాలతోనూ భేటీ అయ్యా. ఏమి జరిగిందో వారు వివరించారు. కాంగ్రెస్ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని వారికి హామీ ఇచ్చా" అని రాహుల్ పేర్కొన్నారు.

# అంతా భారత్ ఇష్టమేనా?.. దేనికైనా రెడీ..

## పాక్ ప్రధాని సంచలన వ్యాఖ్యలు






**ఇస్లామాబాద్:** భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ పాక్ ప్రధాని షెహబాబ్ షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు అంటూ కామెంట్స్ చేశారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌పై భారత్ పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. పాకిస్తాన్ పౌరులు భారత్‌ను విడిచి వెళ్లిపోవాలని, నదుల విషయంలో కూడా నీటిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఈ పరిణామాలపై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం' అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. చివరగా.. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ చెప్పుకొచ్చారు. పహల్గాం దాడి ()పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు.

# అహ్మదాబాద్‌లో పోలీసుల స్పృత గాలింపు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం వారిని విచారించారు. వీరిలో 127 మంది బంగ్లా దేశీయులు అక్రమంగా దేశంలో నివసిస్తున్నట్లు గుర్తించారు. విచారణ అనంతరం వారి వారి ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించామని అహ్మదాబాద్ – బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియన్ వెల్లడించారు. అహ్మదాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ వలసదారులను పట్టుకోవడానికి ఈ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు డీసీపీ సోదాహరణంగా వివరించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దీంతో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయారాష్ట్రాల్లో నివసిస్తున్న అక్రమ వలసదారులు మరి ముఖ్యంగా పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని వారిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అహ్మదాబాద్‌లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను భారత్‌లోని పలు దేశాల రాయబారులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేసిన విషయం విదితమే.

# పహల్గాం దాడి..

## ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లు పేల్చివేత

### లష్కరే ఉగ్ర ముఠాతో సంబంధం ఉన్న ఐదుగురు ముష్కరుల ఇళ్లను భద్రతా దళాలు పేల్చేశాయి.



**శ్రీనగర్:** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. లష్కరే తోయిబా ఉగ్ర ముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు, అనుమానితుల కోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈక్రమంలోనే వారి ఇళ్లను వెతికి వాటిని ధ్వంసం చేస్తున్నాయి. జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఐదుగురు ఉగ్రవాదుల నివాసాలను పేల్చేశాయి.

షోపియాన్‌లోని చోటిపొరా గ్రామంలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మద్ నివాసాన్ని భద్రతా బలగాలు పేల్చేశాయి. ఇతడు గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ఉగ్ర సంబంధిత కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడని అధికారులు వెల్లడించారు. కుల్గాంలోని మతాలం ప్రాంతంలో మరో యాక్టివ్ టెర్రరిస్ట్ జాహిద్ అహ్మద్ నివాసాన్ని ధ్వంసం చేశారు. ఇదే జిల్లాలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఇషాన్ అహ్మద్ షేక్ నివాసాన్ని పేల్చేశారు. 2023 జూన్ నుంచి ఇతడు దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు గుర్తించారు. కుల్గాంలోని ముర్రాన్ ప్రాంతంలో ఉగ్రవాది అహ్సన్ ఉల్ హక్ ఇంటిని బాంబులతో కూల్చారు. అహ్సన్ 2018లో పాకిస్థాన్ వెళ్లి ఉగ్ర శిక్షణ తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత కశ్మీర్ లోయలోకి తిరిగొచ్చి ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు నిఘా ఏజెన్సీలు పేర్కొన్నాయి.

# గాంధీకి పుణె కోర్టు సమన్లు..



**ఇంటర్నెట్‌డెస్క్:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ (కి పుణె కోర్టు శనివారం సమన్లు జారీ చేసింది. లండన్ పర్యటన సమయంలో స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ సమన్లు అందాయి.

లండన్ పర్యటన సమయంలో రాహుల్ సావర్కర్‌ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ రాహుల్‌పై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు పోలీసులు గతంలో తేల్చారు. కాగా.. దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం మే 9న ఆయన తమముందు హాజరుకావాలని కోరుతూ సమన్లు జారీ చేసింది.

కాగా.. భారత్ జోడో యాత్ర సమయంలో వీర్ సావర్కర్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ఇటీవల హైకోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. వాటిని సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం విచారణ జరగ్గా.. సుప్రీం రాహుల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన వ్యాఖ్యలు బాధ్యాతారహితమైనవిగా పేర్కొంది. రాహుల్ వ్యాఖ్యలను మందలిస్తూనే.. ఆయనపై క్రిమినల్ చర్యలను నిలిపివేసింది. దీంతో ఆయనకు భారీ ఊరట లభించినట్లైంది.

# జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం తీర్మానానికి 74 మంది సభ్యుల మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు 11 మంది తో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజరయ్యారన్నారు, ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడ మైనదని, 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారన్నారు. ఎవరు కూడా ప్రతిపాదనకు వ్యతిరేకంగా గాని, తటస్థంగా గానీ లేరన్నారు. ఈ అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదిండమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

# పోలీసు కేసులు ప్రజాదరణను దూరం చేయలేవు!

(మొదటి పేజీ తరువాయి)

జగన్ వ్యాఖ్యలు హేతుబద్ధమైనవి. మద్యం కేసుతో పాటు సీనియర్ పోలీసు అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును అరెస్టు చేయడంపై ఆయన స్పందించారు. ఒక్కసారి గతంలోకి వెళితే 2011లో జగన్ కాంగ్రెస్ ఎంపీగా ఉండే వారు. తండ్రి మరణం తర్వాత జరిగిన పరిణామాలలో ఆయన సొంతంగా పార్టీని స్థాపించుకోవాలని నిర్ణయించుకుని పదవికి రాజీనామా చేశారు. కడప లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికలో 5.45 లక్షల ఓట్ల అధిక్యతతో విజయం సాధించి జగన్ సంచలనం సృష్టించారు. అప్పుడు కూడా కాంగ్రెస్, టీడీపీలు కలిసే కుట్ర చేశాయి. జగన్‌ను ప్రజా క్షేత్రంలో ఓడించాలేమన్న భయంతో చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఏపీలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంపై వచ్చిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా వ్యవహరించి కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. ఆ తర్వాత జగన్ కంపెనీలతో సంబంధం లేని కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరరావుతో హైకోర్టులో ఫిర్యాదు చేయించడం, దానికి టీడీపీ మద్దతివ్వడం, ఆ వెంటనే హైకోర్టు ఆ కేసును సీబీఐకి అప్పగించడం జరిగిపోయాయి.

# రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ

(మొదటి పేజీ తరువాయి)

యువతకు నియామక లేఖలను పంపిణీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో ఈ యువతకు కొత్త బాధ్యతలు ప్రారంభమవుతాయని ఆయన నొక్కి చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను, అంతర్గత భద్రతను బలోపేతం చేయడం, ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణానికి దోహదపడటం మరియు కార్మికుల జీవితాల్లో పరివర్తనాత్మక మార్పులు తీసుకురావడం వారి విధుల్లో భాగమని ఆయన వ్యాఖ్యానించారు. తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారే ప్రయాణంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని ప్రధానమంత్రి చెప్పారు. యువత తమ విధులను అత్యంత అంకితభావంతో నిర్వహిస్తారని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. యువత సహాయంతో భారతదేశం ప్రపంచంలో డిజిటల్ ఎకానమీ సూపర్ పవర్‌గా అవతరించిందని ఆయన అన్నారు. దేశంలోని 47 వేర్వేరు ప్రాంతాలలో 15వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. మొత్తం 51236 మంది కొత్తగా నియామకం పొందగా, విశాఖపట్నంలో 278 మంది అభ్యర్థులకు కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు నియామక పత్రాలను అందజేశారు. దేశ నిర్మాణంలో తోడ్పడాలని భారత ప్రభుత్వపు వివిధ విభాగాలలో మరియు బ్యాంకింగ్ రంగంలో కొత్తగా నియామకాలు తీసుకున్నవారికి విజ్ఞప్తి చేశారు. శ్రీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, కలల ఉద్యోగాలను సాధించే ప్రక్రియలో యువత ఎన్నో ఆనందాలను త్యాగం చేస్తారని అన్నారు. అయితే, ప్రభుత్వ సేవ మరియు జీవితపు కొత్త ప్రయాణంలో పెద్ద లక్ష్యాలను సాధించడానికి అదే ఉత్సాహంతో పనిచేయాలని ఆయన వారిని కోరారు. యువతకు మరియు సమాజానికి ఆదర్శంగా ఉండాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఉత్త రాంధ్రలోని వెనుకబడిన జిల్లాల అభ్యర్థులనుద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడుతూ, తమను ఉన్నత స్థాయికి తెచ్చిన తమ సమాజ అభివృద్ధికి తోడ్పడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఉత్తరాంధ్రలో అభివృద్ధి చెందడానికి అన్ని వనరులు మరియు అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత సమస్యలు వాటి పరిష్కారాల పట్ల బాగా ఇక్కడి యువతకు అవగాహన ఉందని శ్రీ రామ్మోహన్ నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. నియామక పత్రాల పంపిణీ అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, వికసిత్ భారత్ నిర్మాణంలో యువతను భాగం చేయడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక చొరవ అని అన్నారు. దేశ నిర్మాణంలో యువత శక్తిని మరియు వారి వినూత్న ఆలోచనలను సమలేఖనం చేయడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఆశావహులైన యువతను ప్రోత్సహించడానికి ఉద్యోగాల ప్రకటనకు నియామక లేఖల పంపిణీకి మధ్య ప్రక్రియను ఒక సంవత్సరానికి తగ్గించామని చెప్పారు. రోజ్‌గార్ మేళాలు ప్రారంభమైనప్పటి నుండి 10 లక్షలకు పైగా యువతకు నియామక లేఖలు అందాయని ఆయన తెలియజేశారు.

దేశవ్యాప్తంగా 47 రోజ్‌గార్ మేళా కేంద్రాల్లో రెవెన్యూ, సిబ్బంది మరియు ప్రజా ఫిర్యాదులు మరియు పెన్షన్లు, పోస్టల్, హోం వ్యవహారాలు, ఉన్నత విద్య, రైల్వేలు, కార్మిక – ఉపాధి మరియు బ్యాంకింగ్ వంటి విభాగాలలో వివిధ స్థాయిలలో అధికారులకు నియామక లేఖలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు విడుదల చేశారు. డీఓపీటీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వాగత ప్రసంగం చేశారు. కస్టమ్స్ & జిఎస్‌టి జోన్ చీఫ్ కమిషనర్ శ్రీ సంజయ్ రాఠీ , విశాఖపట్నంలోని కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ శ్రీ ఎన్ శ్రీధర్, గుంటూరులోని సిజిఎస్‌టి ఆడిట్ కమిషనర్ శ్రీ పి ఆనంద్ కుమార్, విశాఖపట్నంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు & మాదకద్రవ్యాలు (నాసిన్) అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ ఈదర రవికుమార్ కూడా విశాఖపట్నంలో జరిగిన 15వ రోజ్‌గార్ మేళాలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

చిరంజీవి రావు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీసీపీ మేరీ ప్రశాంతి, విశాఖ ఆర్డీవో పి. శ్రీలేఖ ఇతర అధికారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన హెలికాప్టర్ ద్వారా శ్రీకాకుళం బయలుదేరి వెళ్లారు.

# కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

(మొదటి పేజీ తరువాయి)

పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని ప్రచారం సాగుతోంది. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. పక్కా సమాచారంతో మావోయిస్టుల కోసం భదత్రాబలగాలు విస్తృతంగా ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గంజపర్తి, నంబి, పూజారికాంకేర్, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో వ్యాపించిన కర్రెగుట్ట అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్గామ్ కొండపై జరిగిన ఐఈడీ పేలుడులో ఒక డీఆర్జీ జవాన్ గాయపడ్డాడు. నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లతోనూ భద్రతా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దీంతో కర్రెగుట్ట అడవుల సమీప గ్రామాల్లో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. రోజంతా కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ఖ్యాతి సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

విశ్వవిద్యాలయంలో అమలు చేయాలని సూచించారు. ఏయూ విద్యార్థులు సాధిస్తున్న ఉద్యోగ అవకాశాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒకటిగా నిలుస్తోందని చెప్పారు. భవిష్యత్తులో అభివృద్ధి చెందిన దేశాల విద్యార్థులు ఆచార్యులు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వస్తారని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను సాధించాలని అన్నారు. ఏ.యూ ఉప కులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం ఘనమైన వారసత్వాన్ని కలిగి ఉందని, దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని చెప్పారు. అంతర్జాతీయంగా ఏయూ ప్రగతిని ప్రస్ఫుటం చేసే విధంగా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. పోలీస్ కమిషనర్ అందించిన విలువైన సూచనలను విజన్ డాక్యుమెంట్ లో భాగం చేస్తామని చెప్పారు. విదేశీ విద్యార్థులను, ఆచార్యులను ఆంధర విశ్వవిద్యాలయం స్వాగతిస్తుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏయు పరిపాలన భవనం, స్నాతకోత్సవ మందిరం, సిరిపురం కూడలి వద్దనున్న విశ్వవిద్యాలయ వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహాలకు, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఏ.పీ పాత్రో తో సహా పలువురు ప్రముఖుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఏయూ మెయిన్ గేట్ వద్ద ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయ చిహ్నం (లోగో) కి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ. ఎన్ ధనుంజయ రావు, ప్రిన్సిపాల్స్, ఆచార్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ం

# శిమ్లా రాజ్‌భవన్ నుంచి పాక్ పతాకం అదృశ్యం




**శిమ్లా:** నవభారత చరిత్రలో 1972 నాటి శిమ్లా ఒప్పందానిది ప్రముఖ స్థానం. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ నివాసమైన రాజ్‌భవన్‌లోని కీర్తి హాలులో ఒక టేబుల్‌పై ఈ ఒప్పందానికి సంబంధించిన సంతకాలు జరిగాయి. ఒప్పందం చారిత్రక ప్రాధాన్యత దృష్ట్యా ఈ టేబుల్‌పై భారత్, పాకిస్థాన్‌ల పతాకాలను ఏర్పాటు చేశారు. టేబుల్ పక్కనే ఉన్న గోడకు ఒప్పందంపై సంతకాలు జరుగుతున్నప్పటి ఫొటో కూడా తగిలించి ఉంచారు. పాకిస్థాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో ఒప్పందంపై సంతకం చేస్తుండగా తీసిన ఈ ఫొటోలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ కూడా ఉన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతర పరిణామాల్లో భాగంగా శిమ్లా ఒప్పందాన్ని పక్కన పెడుతున్నట్టు పాకిస్థాన్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఒప్పందంపై సంతకాలు జరిగిన టేబుల్‌పై నుంచి పాకిస్థాన్ పతాకం అదృశ్యమైంది. అయితే పాకిస్థాన్ పతాకం ఎప్పుడు తొలగించారో తమకు తెలియదని, పతాకాన్ని తొలగించింది మాత్రం వాస్తవమని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి.

## చెల్లుబోయినను కలిసిన వైసీపీ నాయకులు



**కొవ్వూరు, (విశాఖ సమాచారమ్):-** వైఎస్సార్సీపీ పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు వెంపాటి సురేష్ , జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షులుగా నాగళ్ళపాటి శ్రీను నూతన కమిటీల్లో నియమితులైన సందర్భంగా ఈ రోజు బొమ్మూరు లో జిల్లా పార్టీ కార్యాలయంలో తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లి బోయిన వేణుగోపాలకృష్ణను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, కొవ్వూరు మండలం మాజీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామ ప్రకాశం ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

### శోభాయాత్రనుప్రారంభించిన ఎం.పీ సీఎం రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పట్టణంలో సుంకరమెట్ట జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన హనుమాన్ శోభా యాత్రను అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ అయోధ్య శ్రీ రాములు వారి రథానికి కొబ్బరి కాయ కొట్టి జెండా ఊపి శోభా యాత్ర ను ప్రారంభించారు. దారి పొడుగున వేలాదిమంది భక్తులతో నడుచుకుంటూ జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ రామ కీర్తనలతో ఉత్సాహపరితంగా యువకులు నృత్యాలతో అట్టహాసంగా యాత్ర కొనసాగింది. కార్యక్రమంలో జానపద కళ రీతులు చోటు చేసుకున్నాయి. జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు గారు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ ,బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి డి నాయుడు, పట్టణ శాఖ అధ్యక్షుడు నుదురుపాటి తాతాజీ, తదితర విశ్వహిందూ పరిషత్తు నాయకులు జనసేన చోడవరం ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఉపాధి హామీ సొమ్మును సద్వినియోగం చేసుకోండి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వేతనదారులందకు ప్రభుత్వం మంజూరు చేసిన సొమ్మును సక్రమమైన రీతిలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు అన్నారు.. మండలంలో కవగుంట గ్రామంలో శనివారం ఉపాధి హామీ శ్రామికులతో సర్పంచ్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా బకాయి పడ్డ ఉపాధి హామీ శ్రామికుల సొమ్మును ఇటీవల ప్రభుత్వం మంజూరు చేయడంతో ఉపాధి హామీ వేతనదారులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. దీంతో మరింత ఉత్సాహంగా పనిచేయుటకు ఉపాధి శ్రామికులు ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. అయితే ఈ సొమ్మును ఎక్కడబడితే అక్కడ బయోమెట్రిక్ వేసి నగదును డ్రా చేసుకొని మోసపోకుండా వేతన దారులు చూసుకోవాలని తెలిపారు. ముందుగా మీయొక్క బ్యాంకు పాస్ పుస్తకాలను బ్యాంకుకు తీసుకువెళ్లి ప్రింట్ వేయించుకోవాలని తెలిపారు.బ్యాంకులో మీకు జమ చేసిన సొమ్ము మొత్తం చూసుకొని అప్పుడు మీకు కావలసిన సొమ్మును డ్రా చేసుకోవాలన్నారు. మీయొక్క బ్యాంకు పాస్ పుస్తకాలను తీసుకొని సంబంధిత బ్యాంకులకు పోయి నగదు తెచ్చుకున్నట్లైతే ఎటువంటి మోసాలకు తావు లేకుండా ఉంటుందన్నారు. ఇది ఆధార్ బేసిడ్ అమౌంట్ కాబట్టి ప్రైవేటు వ్యక్తులు వద్ద డబ్బు తీసుకునేటప్పుడు మీ ఖాతాలో ఉన్న మొత్తం సొమ్ము యొక్క స్లిప్పును ముందుగా తీసుకోవాలన్నారు. మొత్తం మీకు ప్రభుత్వం జమ చేసిన సొమ్మును చూసుకున్న తర్వాతనే బయోమెట్రిక్ ద్వారా డబ్బును తీసుకోవాలన్నారు. కావలసిన సొమ్మును తీసుకొని రసీదు పొందాలన్నారు. లేదనుకుంటే అనేకమంది ప్రైవేట్ వ్యక్తులు వద్ద మోసపోయే అవకాశం ఉంటుందన్నారు. కష్టపడి పనిచేసిన సొమ్మును తీసుకునేటప్పుడు మోసపోకుండా చూసుకో వలసిన బాధ్యత మీపై ఉందన్నారు. నిరక్షరాశులు ఎక్కువగా మోసపోయే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ ఉదయం 6 గంటలకే ఉపాధి పనుల్లో నిమగ్నమై ఎండ దెబ్బ తగలకుండా పనిని చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిర్దేశించిన వేతన కూలి 307 రూపాయలు పొందే విధంగా కొలతల ప్రకారం పనిని చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఒక జాబు కార్డుకు కేటాయించిన వంద రోజులు పనిని పూర్తిచేసుకుని 30,700 రూపాయలు ప్రతి కుటుంబం పొందేలా కష్టపడి పని చేసుకోవాలన్నారు.అంతే తప్ప మస్టరు వేయించుకున్నంత మాత్రాన మనకు 307 రూపాయలు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వరహాలు మేట్స్ కుమారి, అమ్మాజీ పలువురు శ్రామికులు ఉన్నారు.

## పేరు మార్పు ప్రకటన

మజ్జి దేవి (భర్త పేరు : నోరి రాజేష్), అను నేను వయస్సు : 43 సంవత్సరములు, నివాసం : ఫ్లాట్ నెంబరు : 108, 2వ అంతస్థు, సిద్ధార్థనగర్, శివశక్తి పబ్లిక్ స్కూల్ ప్రక్కన, వడ్లపూడి, విశాఖపట్నం- 530046, (ఆధార్ నెంబరు : 4510 6367 1550) తెలియజేయునది ఏమనగా

నా వివాహమునకు ముందు నా పేరు మజ్జి దేవి, తండ్రి పేరు : రాంబాబు మరియు నా విద్యార్హత రికార్డులు మరియు ఆధార్ కార్డు ప్రకారం నమోదై ఉన్నవి.

తదుపరి నాకు శ్రీ నోరి రాజేష్‌తో వివాహమైనది. మరియు నా పేరు నోరి దేవిగా వైవాహిక నామంగా నమోదైనది. ఇదే పేరుతో నేను ఎక్సైడ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీ నెంబరు 04521206 తేది : 01-03-2022 జారీ చేయబడిన పాలసీ యందు నమోదు చేయించుకొనియుంటిని.

నేను రెండు ఇంటిపేర్లతోను అనగా మజ్జి దేవి మరియు నోరి దేవి పేర్లతో యుంటిని. పేర్లు రెండే కానీ నేను ఒకరినే.

ఈ సందర్భంగా ఈ ప్రకటన ద్వారా నేను ఎక్సైడ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ అధికారులకు అఫిడవిట్ ద్వారా కూడా తెలియజేయునది ఏమనగా రెండు పేర్లూ నాకు చెందియున్నవి. మరియు ఇది అన్నిసందర్భములకు వర్తించును.

ఇట్లు
మజ్జి దేవి

## ముత్యాలమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న సమారాధన



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరను పురస్కరించుకొని శనివారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ మేరకు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అలాగే వందలాదిగా తరలివచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు ఉద్యోగులు కన్నీటి నివాళి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** జమ్మూ కాశ్మీర్ పహాల్గంలోహిందువులపై జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ అనకాపల్లి యూనియన్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ సిబ్బంది బ్యాంకు దగ్గర నిరసన మృతి చెందిన వారికి సంతాపం వెలిబుచ్చారు.

ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కాండ్రేగుల హరికృష్ణ మాట్లాడుతూ ఉగ్ర మూకలు పర్యాటకులను అతి కిరాతకం గా కాల్చి చంపడం దారుణం అన్నారు ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ దాసరి రమేష్, ఆఫీసర్స్ నానాజీ, దుర్గాభవాని , రోజాశ్రీ, మాలతి, ఆడారి రాము, మునేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మాస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చలివేంద్రం ప్రారంభం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా కమ్మాస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మజ్జిగ పంపిణీ చలివేంద్రం ప్రారంభం అయ్యింది. వేసవికాలం పూర్తయ్యే వరకు శిబిరంలో ప్రతిరోజూ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయనున్నారు. అలాగే ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో రికార్డు స్థాయిలో 593 మార్కులు సాధించిన విద్యార్థిని ఉమ్మనేని గఘన శ్రీ ని అభినందించి సత్కరించారు. క్రమం తప్పకుండా విద్యాభివృద్ధికి కృషి చేస్తూ, క్రమం తప్పకుండా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తున్నామని సంఘ అధ్యక్షులు కాకర్ల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొల్లి శ్రీనివాసరావు చెప్పారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాఘవరావు కోశాధికారి ధనాల వెంగళరావు గౌరవ సభ్యులు పార్వతిని శ్రీనివాస్ గొల్ల రాఘవుల నాయుడు, గొడుగులూరు మోహన్ బాబు, గొట్టిపాటి సుధాకర్, పర్వతిని సూరిబాబు, గంటా ప్రసాద్, హనుమంతరావు, ఓరుగంటి కాంతారావు, శ్రీవాత్సవ్, చంద్రశేఖర్, మండా శివరాం, శ్రీనివాసరావు, ఎం శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బొర్రంపేట గ్రామానికి రోడ్డు

### రహదారి నిర్మాణం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి వాహనాలు రెండు రోజుల వరకు నిలుపుదల



**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని కొమ్మిక పంచాయతీ, కొత్త బొర్రంపేట గ్రామానికి రహదారి నిర్మాణం పనులు జరుగుతున్నాయని రహదారి నిర్మాణం పనులకు అంతరాయం కలగకుండా రాజవొమ్మంగి, బడదనాంపల్లి నుంచి బొర్రంపేట వైపు వచ్చే టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలు రెండు రోజుల వరకు తిరగకుండా... రోడ్డు బ్లాక్ చేసినట్లు కొత్త బొర్రంపేట, రాజుపేట గ్రామస్తులు శనివారం తెలిపారు. రాజవొమ్మంగి, బడదనాంపల్లి నుంచి బొర్రంపేట వైపు ప్రయాణించే వాహనదారులు గమనించాలని రెండు గ్రామాల ప్రజలు ఒక ప్రకటనలో కోరారు.

## ఏడాది కాలంలో రూ. 90 కోట్లతో అభివృద్ధి పనులు

### వేములపూడి సభలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని వేములపూడిలో రూ.164.02 లక్షలు, నాతవరం మండలం మర్రిపాలెంలో రూ.168.03 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతుల భవనాల కోసం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గౌరవ స్పీకర్ మాట్లాడుతూ, ఏకంగా ఏడాది కాలంలో రూ. 90 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నిధుల కేటాయింపుకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల సహకారం ఎంతో ఉందన్నారు. ప్రతి ఏడాదికి రూ. 100 కోట్ల చొప్పున నిధులు తెస్తే, రాబోయే నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఏరియా ఆసుపత్రి తీవ్రంగా నష్టపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఆసుపత్రిని పునరుద్ధరించేందుకు తాను కృషి చేస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే ఆసుపత్రి పడకల సంఖ్యను 150 నుంచి 200కి పెంచే చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వేములపూడి పి హెచ్ సి లో కూడా పడకల సంఖ్య పెంచేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అంతేకాక రూ. 21 కోట్లతో బైపురెడ్డిపాలెం వంతెన నుంచి కోటవురట్ల మండలం కొత్తూరు వరకు పక్కా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వేములపూడిలో రోడ్డు విస్తరణకు స్థానికులు సహకరించాలని కోరారు.

వేములపూడికి రూ. 68.50 లక్షలు, పెద ఉప్పరగూడెం రోడ్డుకు రూ. 10 లక్షలు, అప్పన్నపాలెంకు రూ. 20 లక్షలు, చినఉప్పర గూడెంకు రూ. 1.20 లక్షలతో రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కపల్లి నూకాలమ్మ, జడ్పిటిసి సుకల రమణమ్మ, జనసేన కన్వీనర్ సూర్యచంద్ర, స్థానిక నాయకులు బోళెం రాంప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ నూకాంబిక నెల పండుగ జాతర ఊరేగింపు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లిలో గవరపాలెం లోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్త అమావాస్య, రాష్ట్ర జాతర మహోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారి నెల పండుగ జాతర సందర్భంగా ఘటాలు ఊరేగపు కనుల పండువగ సాగింది. 1500 మంది మహిళలు ఘటాలు తలపై పెట్టుకుని ఊరేగింపులో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు, కార్యక్రమంలో నేల వేషాలు, కోలాటాలతో ప్రారంభమైంది ఊరేగింపు గవరపాలెం పరమేశ్వరి పార్క్ సెంటర్ లో ప్రత్యేక రథంపై అమ్మవారి ఉత్సవ విగ్రహానికి మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. పట్టణములో గవరపాలెంలో గౌరీ పరమేశ్వరుల ఆలయం చిన్నరామస్వామి కోవెల పెద రామ స్వామి కోవెల , సంతబయల మీదుగాఅమ్మవారి ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో. ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు ),ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరేసతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , కూటమి నాయకులు, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనలు కు తప్పని డోలి మోతల ఆగచాట్లు...!!

● డోలిలో ఆరు కిలోమీటర్లు అనారోగ్యం తో ఉన్న కుమార్డు తరలింపు.. ● రోడ్డు సౌకర్యం కల్పించండి మహా ప్రభో...!! ● ఆదివాసి గిరిజనలు అక్రందన



**అనకాపల్లి/(రోలుగుంట) (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ కొండ శిఖర గ్రామమైన నీళ్ల బంద పీవిటిజి కొందు గిరిజన గ్రామం లో గేమిల సింహాద్రి (9) సంవత్సరాలు బాబు. నీళ్ల బంద గ్రామం నుండి రావికమతం మండలం కుంజుర్తి గ్రామం వరకు 6 కిలోమీటర్ ఎత్తైన కొండలు. దాటుకుంటూ బాబును డోలు మోసుకుని వచ్చారు. అక్కడి నుండి ఆటోలు ద్వారా ఈనెల 15వ తేదీన ధర్మవరం ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించారు.

కొయ్యూరు మండలం చిట్టెంపాడు ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో ఈ అబ్బాయి 4 వ తరగతి చదువుతున్నాడు. అక్కడ చేతులకి, శరీరం మొత్తం కురుపులు రావడంతో ఇంటికొచ్చి నాలుగు రోజుల నుండి జ్వరంతో బాధపడుతున్నారు. ఏటువంటి ఆహారం తినలేక పోతున్నాడు. నడవడానికి శక్తి లేక అనారోగ్యం తో బాధపడుతున్నాడు. ఈ గ్రామంలో ఆశా కార్యకర్తలు కూడా లేరు. కనీసం వైద్యం చేసుకోవాలంటే ఎటు చూసినా రోడ్డు సదుపాయం లేకపోవడంతో తన తండ్రి తాతయ్య ఇద్దరు సహాయంతో 6 కిలోమీటర్లు డోలుమోసుకొని ధర్మవరం ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించారు. ప్రభుత్వ ఇస్తున్న పెన్షన్ తీసుకోవాలంటే నీలు బంద నుండి పిత్రి గడ్డ వరకు కాలనట్టుకున్న వెళ్లే పరిస్థితి. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నారు. నాన్ షెడ్యూల్ ప్రాంతాలు కావడంవల్ల కొండచిగురు గ్రామాల గిరిజనులు ఎవరు పట్టించుకోవడం లేదు. రాను పోను ఆరు 12 కిలోమీటర్లు డోలుమోసుకుని వెళ్లే పరిస్థితి. వైద్యాధికారులు కూడా మాకు పట్టించుకోరు. ప్రవేట్ వైద్యం చేయించుకోవాలంటే డబ్బులు మా దగ్గర లేవు. ఒక స్వచ్చంద సంస్థ ఏర్పాటు చేసినటువంటి ఆసుపత్రిలో మేం వైద్యం చేసుకుంటున్నాము. మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించి. మాకు న్యాయం చేయవలసిందిగా గిజిజనులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో మా గ్రామానికి విద్యుత్తు సౌకర్యం కల్పించారు. చాలా ఆనందంతో సందడి చేసుకున్నాము. నేడు ఏ కష్టం వచ్చినా డోలి తప్ప మాకు ఎటువంటి గత్యంతరం లేదు. మాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని. గేమ్మిలి చిన్న, గేమిల అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. పివిటిజి కొందు గిరిజన గ్రామానికి నీళ్ల బంద రోడ్డు సౌకర్యం కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం జన్మన్ పథకం ద్వారా రోడ్డు సౌకర్యాలు కల్పిస్తామని నిధులు కేటాయిస్తున్నారు. నాన్ షెడ్యూల్ ప్రాంతాల్లో రేషన్ కార్డు. ఆధార్ కార్డులు. కలిగి ఉండడంవల్ల. షెడ్యూల్ ప్రాంతాల్లో నివసిస్తున్న మా గ్రామానికి జన్ మన్ రోడ్డు కేటాయించడం లేదు. నాన్ షెడ్యూల్ ప్రాంతంలో. ఏజెన్సీ అనుకోని జీవనం సాగిస్తున్న మా గిరిజనులకు ప్రత్యేకించి ద్వారా రోడ్డు సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు సమస్య పరిష్కారం చేయకపోతే రానున్న కాలంలో భారీ ఎత్తున డోలీల్ ద్వారా ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వానికి తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీ శ్రీరాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడుగా కురందాసు రమణ



**పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్):-** తెలుగుదేశం పార్టీ శ్రీరాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడుగా కురందాసు రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీరాంపురంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చింతలపు ప్రదీప్ (పద్దు) అధ్యక్షతన పార్టీ సంస్థాగత ఆ ఎన్నిక సమావేశం జరిగింది. ఈ కార్యక్రామనికి పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పార్టీ కార్యవర్గ సభ్యులను పెదిరెడ్డి చిట్టిబాబు ఘనంగా సత్కరించి, అభినందించారు. పార్టీ ఉపాధ్యక్షుడుగా గుడబంటి అన్నవరం, ప్రధాన కార్యదర్శిగా బళ్ళ బెనర్జీ, గ్రామ శాఖ కార్యనిర్వాహక కార్యదర్శులుగా దోమాడ రమణ, పోలవరపు శంకరరావు, మల్లవరపు వీరబాబు, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులుగా పండు నూకాలమ్మ, గొర్ల రమణమ్మ, తడ్డాల రాజేశ్వరి, గ్రామ శాఖ కోశాధికారిగా బొడ్డపాటి భూషణం, గ్రామ శాఖ బూత్ కన్వీనర్లుగా పిరమళ్ల వెంకట రమణ, చింతాకుల దారబాబు, కోణాల కొండబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా చింతలపు ప్రదీప్ (పద్దు) మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులతో కలిసి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్లస్టర్ ఇంఛార్జి బొందు కాశీ విశ్వనాథ్, మాజీ జడ్పీటీసీ గుడబంటి శాంతమ్మ, పార్టీ మాజీ మండల అధ్యక్షులు చింతకాయల రాంబాబు, మజ్జూరి నారాయణరావు, కట్టా శ్రీను, తలారి రాజా, వాసు, రాజు, పేరిచెర్ల రాజు, సుబ్బలక్ష్మి, నూకాలమ్మ, బొడ్డపాటి వీరన్న, గరగా రాజుబాబు, పెంటయ్య, గొర్ల అన్నవరం, గొర్ల సూరిబాబు, వీరబాబు, బంగారి, శివ, ముప్పిన బాబులు, వై దొంగయ్య, రాజుబాబు, వై నాగేశ్వర రావు, కోణాల వాసు, లోవరాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

2nd pages.qxd 4/26/2025 7:49 PM Page 4



## ప్రతి భారత పౌరుడు తెలుసుకోవలసిన రాజ్యాంగంలోని 15 ముఖ్యమైన ఆర్టికల్స్

భారతదేశంలో పాలన రాజ్యాంగం అనుసరించి జరుగుతుంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో రాజ్యాంగ లేదు. జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలులోకి రావడంతో 1950 నుంచి భారత్ సర్వసత్తాక, గణతంత్ర రాజ్యంగా మారింది.

ఇందులో పౌరుల హక్కులు, విధులు లాంటి పలు అంశాలున్నాయి.

సువిశాల భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు ఉన్నా అందరికీ సమానత్వం, హక్కుల కోసం రాజ్యాంగంలోని కొన్ని ఆర్టికల్స్ పౌరులకు దోహదం చేస్తున్నాయి. ఇటీవల ఉపరాష్ట్రపతి భారత సుప్రీంకోర్టు తీరును విమర్శించారు, ఆర్టికల్ 142 ను క్షిపణి అని అన్నారు. భారత రాజ్యాంగం పౌరులకు హక్కులు కల్పిస్తూ, వారి విధులను సైతం వివరిస్తుంది. అలాంటి ఆర్టికల్స్ ను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలి.

రాజ్యాంగంలోని ఆర్టికల్స్ తెలిస్తే కేవలం మనకు మాత్రమే కాదు సమాజానికి శ్రేయస్కరం. అవి మనకు సాధికారత కల్పిస్తాయి. పిల్లలు, పెద్దలు, మహిళలు అనే వ్యత్యాసం లేకుండా అందరి హక్కులను రాజ్యాంగం కాపాడుతోంది. అయితే అందులోని కొన్ని ఆర్టికల్స్ తెలుసుకోవడం చాలా ముఖ్యం. కనీసం వాటి గురించి ప్రాథమిక అవగాహనా అయినా కలిగి ఉంటే మేలు.

1. ఆర్టికల్ 14 – చట్టం ముందు అందరూ సమానమే

భారతదేశంలో ఎవరూ చట్టానికి అతీతులు కారు. ప్రతి ఒక్కరికీ చట్టాలు ఒకే విధంగా వర్తిస్తాయి. పేద, ధనిక అనే వ్యత్యాసం ఉండదని ఈ ఆర్టికల్ తెలుపుతుంది.

2. ఆర్టికల్ 15 – ఏ వివక్ష లేదు.

మీ కులం, లింగం, జన్మస్థలం, మత విశ్వాసాల ఆధారంగా వివక్షకు గురిచేయకూడదు. ఈ అధికరణ భిన్నత్వంలో ఏకత్వం స్ఫూర్తిని కాపాడుతుంది.

3. ఆర్టికల్ 16 – ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలు:

ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశం కల్పించాలి. మెరిట్, అర్హతల ఆధారంగా అవకాశం కల్పించాలని ఈ ఆర్టికల్ చెబుతోంది.

4. ఆర్టికల్ 17 – అంటరానితనం నేరం

అస్పృశ్యత, అంటరానితనాన్ని చట్టవిరుద్ధం చేశారు. ఎవరినైనా అంటరాని వారిగా చూస్తుంటే ఈ ఆర్టికల్ ద్వారా న్యాయం పొందవచ్చు. కలం ద్వారా జరిగే సామాజిక అన్యాయాన్ని ఇది కొట్టివేసింది.

5. ఆర్టికల్ 19 – వాక్ స్వాతంత్య్రం

మీకు నచ్చిన చోట పరిమితులకు లోబడి సమావేశం కావొచ్చు. ఎవరైనా కలవవచ్చు, మాట్లాడవచ్చు. మీ వ్యక్తిగత విషయాల్లో వేరే వారి జోక్యం చేసుకోకూడదు.

6. ఆర్టికల్ 21 – జీవించే హక్కు, స్వేచ్ఛ

ఈ ఆర్టికల్ అందరికీ జీవించే హక్కు కల్పిస్తుంది. దీని ద్వారా ఒకరి వ్యక్తిగత విషయాలకు గోప్యత కల్పిస్తుంది. ఇతరులు ఎవరిపైనా నిఘా పెట్టకుండా ఇది అడ్డుకుంటుంది.

7. ఆర్టికల్ 21ఎ – విద్యా హక్కు

6 నుంచి 14 సంవత్సరాల వయసు గల పిల్లలకు చదువు తప్పనిసరి చేసిన ఆర్టికల్ ఇది. వారిని ఏ సాకులు లేకుండా చదువుకునేందుకు అవకాశం కల్పించాలని చెబుతుంది. ఇందులో ఎలాంటి మినహాయింపులు లేవు.

8. ఆర్టికల్ 25 – మత స్వేచ్ఛ

మీరు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు. హిందు దేవుళ్లు, లేక యేసును, అల్లాను లేదా ఎవరినైనా మీరు ఆరాధించేందుకు అవకాశం కల్పిస్తుంది. మీ ఆధ్యాత్మికతను ఇది కాపాడుతుంది.

9. ఆర్టికల్ 32 – రాజ్యాంగ పరిష్కార హక్కు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దీనిని రాజ్యాంగానికి హృదయం, ఆత్మ అని పేర్కొన్నారు. మీ హక్కులు ఉల్లంఘనకు గురైతే ఈ ఆర్టికల్ మిమ్మల్ని నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు వీలు కల్పిస్తుంది.

10. ఆర్టికల్ 44 – యూనిఫామ్ సివిల్ కోడ్

ఉమ్మడి పౌర స్మృతి ఇది ఇప్పటికీ అభివృద్ధి చెందుతున్న ఆలోచన. మతంతో సంబంధం లేకుండా అన్ని చట్టాలను ఏకీకృతం చేయడం. దేశంలో దీనిపై ఇంకా చర్చ సాగుతోంది. కొన్ని రాష్ట్రాలు దీన్ని ఆమోదించి అమలు చేస్తున్నాయి. .

11. ఆర్టికల్ 51ఎ – ప్రాథమిక విధులు

దేశం మన కోసం ఏం చేసిందని తరచుగా కొందరు అడుగుతుంటారు. అయితే నువ్వు దేశం కోసం ఏం చేయాలి, ఎలా మెలగాలో ఈ అధికరణ వివరిస్తుంది.

12. ఆర్టికల్ 243 – పంచాయతీ రాజ్ సాధికారత

భారత్ లో పరిపాలన గ్రామస్థాయిలో పంచాయతీ రాజ్ తరహాలో కనిపిస్తుంది. కింది స్థాయిలో ఇక్కడి నుంచే పాలన ప్రారంభమవుతుంది. గ్రామస్తులతో కలిసి సర్పంచ్ నిర్ణయాలు తీసుకునే అధికారం ఇస్తుంది. గ్రామీణ భారతదేశంలో దీన్ని నిశ్శబ్ద విప్లవం అంటారు.

13. ఆర్టికల్ 280 – ఆర్థిక సంఘం

ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఆర్థిక సంఘం కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధుల పంపిణీని ఇది సజావుగా సాగేలా చేస్తుంది. ఈ అధికరణ సమాఖ్య స్ఫూర్తిని కొనసాగేలా కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం చేస్తుంది.

14. ఆర్టికల్ 324 – ఎన్నికల కమిషన్ సూపర్ పవర్

దేశంలో ఎన్నికలను ఎన్నికల కమిషన్ ఏ పరిమితి లేకుండా నిర్వహిస్తుంది. ఎన్నికల షెడ్యూల్ నుంచి నోటిఫికేషన్, పోలింగ్ బ్యాలెట్ లెక్కింపు వరకు ఎన్నికల కమిషన్ సూపర్ పవర్ గా వ్యవహరిస్తుంది.

15. ఆర్టికల్ 368 – రాజ్యాంగాన్ని ఎలా సవరిస్తారు

ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతున్నా కొన్నిసార్లు నియమాలు మార్చాల్సి వస్తుంది. రాజ్యాంగ నియమాలను జాగ్రత్తగా, రాజ్యాంగబద్ధంగా సమిష్టిగా ఎలా మార్చవచ్చో ఈ అధికరణ తెలుపుతుంది. పార్లమెంట్ లో బిల్లు పెడితే లోక్సభ, రాజ్యసభలో వాటికి ఆమోదం లభిస్తే కొన్ని నియమాలలో మార్పులు, చేర్పులు చేయవచ్చు.

**ఆర్టికల్ 142, సుప్రీంకోర్టుకు స్పెషల్ పవర్**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 సుప్రీంకోర్టుకు పెండింగ్లో ఉన్న ఏదైనా కేసు లేదా విషయంలో పూర్తి న్యాయం చేయడానికి అవసరమైన ఏదైనా ఆర్డర్ జారీ చేసే అధికారాన్ని ఇస్తుంది. పెండింగ్ లో ఉన్న వాటిని పరిష్కరించడానికి సుప్రీంకోర్టు ముందు ఉన్న ఒక సాధనం ఆర్టికల్ 142. న్యాయం కేవలం కాగితంపై మాత్రమే కాదని, చట్టాలు లేదా నిబంధనలు సరిపోలని సందర్భాలలో ఇది దోహదం చేస్తుంది.

సుప్రీంకోర్టుకు చట్టం ద్వారా నేరుగా పరిష్కరించలేని కేసులలో న్యాయం చేయడానికి ఆర్టికల్ 142 విచక్షణాధికారిన్ని అందిస్తుంది, అవసరమైనప్పుడు న్యాయం కోసం దీనిని వినియోగించవచ్చు. న్యాయం కోసం సర్వోన్నత న్యాయస్థానం దీని ద్వారా ఆర్డర్ పాస్ చేస్తుంది.

**(విశాఖ సమాచారమ్ డెస్క్)**

పంచాంగం

ఆదివారం 27-4-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత ఋతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. అమావాస్య రా. 1.01 |
| నక్షత్రం | : అశ్విని రా. 12.39 |
| వర్జ్యం | : రా. 9.09 ల 10.33 |

# భూతల స్వర్గంలో మళ్ళీ నరకం..!

ఎన్నాళిలా తమాషా చూస్తూ కూర్చుంటారు.. దేశం రగిలిపోతోంది.. తప్పెవరిదైనా..మతం పేరిట జనం విడిపోతున్నారు.. నిన్న మొన్నటి వరకు.. మొహమాటం లేకుండా చెప్పాలంటే 2014 మునుపటి వరకు భాయి..భాయి అన్నట్టు..అన్న తమ్ముడు అనుకునేట్టు మసలిన జనం ఇప్పుడు నీ మతం వేరు..

నా మతం వేరు అనుకుంటూ ఒకరిపై ఒకరు నిప్పులు చల్లుకుంటున్నారు.. ఎవరు చేసారు ఇదంతా.. ఎక్కడ కూర్చుని వినోదం చూస్తున్నారు మీరంతా..!? మనుషుల మధ్య చిచ్చులు రేపి..ఆత్మీయత చెడగొట్టి.. సోదరభావాన్ని చెదరగొట్టి మీరు అధికార పీఠాన్ని మళ్ళీ మళ్ళీ కొల్లగొట్టాలని అనుకుంటున్నారు.. ఇది ఎంత ప్రమాదకరం..

ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయో అసలు ఊహిస్తున్నారా..

ఊహించకపోరు..అధికార పీఠం ముందు ఇవన్నీ ఎంత..

ఎవడు ఎంతలా కొట్టుకు చస్తే ఏంటి..మన అధికారం పదిలంగా ఉండాలి..జనం పదేపదే మనల్నే గెలిపించాలి. ఇదేగా మూల సూత్రం.. అందుకేగా ఈ విద్వేష మంత్రం.. విభజన కుతంత్రం..

మనలో చాలా మందికి తెలియని ఒక విషయం.. ఇలా మతాల మధ్య చిచ్చు రేగేలా రెచ్చగొట్టే పోస్టులు తయారు చెయ్యడానికి.. వాటిని దేశవ్యాప్తం చెయ్యడానికి ఒక పెద్ద వ్యవస్థే నడుస్తోంది. ఇది మామూలుగా మనం అనుకునే ఎల్లో మీడియా.. నీలి మీడియా..నకిలీ మీడియాలను మించిన ఫైర్ మీడియా..!

దేశంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా దానికి మతంతో ముడిపెట్టి వెంటనే ఒక ఆర్టికల్..లేదా పోస్టు తయారు చేసి జనాల్లోకి వదలడం ఈ మీడియా ప్రధాన బాధ్యత..

ఖచ్చితంగా చెప్పాలంటే.. గొడవలు రెండు దేశాల మధ్య.. అవి కూడా ఒక ప్రాంతంపై ఆధిపత్యం కోసం.. నిన్న మొన్నటి వరకు ఈ గొడవలు..విబేధాలు.. విద్వేషాలు ఆ ప్రాంతం కోసం మాత్రమే జరిగాయి.. అప్పుడు పొరుగు దేశం దాడులకు పాల్పడితే మనం ఆ దేశాన్ని మాత్రమే తిట్టుకునే వాళ్ళం.. వారు చేసిందానిని టెర్రరిజం అనే వాళ్ళం..

కాని..ఇప్పుడు అవే చర్యలు జరుగుతుంటే..మనం మన దేశంలోనే ఉన్న ఇతర మతస్థులపై విరుచుకుపడి పడుతున్నాం..ఇదంతా

ఒక ప్రాంతం కోసం పొరుగు దేశం చేస్తున్న వికృత దాడి అనే విషయాన్ని మరచిపోయి ఈ దాడితో ఏ మాత్రం సంబంధం లేని..దేశంలో ఎక్కడో ఓ మారుమూల ప్రాంతంలో ఉన్న ఒక వేరే మతం వ్యక్తులను నిందిస్తున్నాం..

మొన్నటికి మొన్న ఆర్టికల్ 370 ని పునరుద్ధరించి కాశ్మీర్ ఇక మనదేనని ప్రపంచానికి ఘనంగా చాటి చెప్పిన ప్రస్తుత సర్కార్..కాశ్మీర్ ప్రజలు మళ్ళీ సాధారణ జీవితంలోకి వచ్చారని పదేపదే ప్రకటనలు చేసింది.ఈ నేపథ్యంలో సమస్య శాశ్వత పరిష్కారానికి దారులు వెతికే అతి పెద్ద బాధ్యతకు ప్రభుత్వం



తిలోదకాలు ఇచ్చింది. ఇదిలా ఉండగా భారత ప్రభుత్వం చేపట్టిన ఈ తరహా చర్యలు..చేసిన ప్రకటనలు పొరుగు దేశానికి అక్కసు పెంచాయి..ఆ దేశం నైజం అది. ఫలితమే మొన్నటి దాడులు..

కాశ్మీర్ విషయంలో ఇది చేసాము.. అది చేసాము అని బీరాలు పోతున్న ప్రస్తుత సర్కార్ నిజంగా సమస్య శాశ్వత పరిష్కారానికి ఏమైనా చేసిందా.. అంతర్జాతీయ వేదికలపై మనం చేసిన గట్టి ప్రయత్నాలు ఏమిటి..

గట్టిగా అడిగితే ఇవన్నీ గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులు..విభజన సమయంలో గాంధీ తీసుకున్న పొరపాటు నిర్ణయాల ఫలితం అని చెబుతూ తమ బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఈలోగా ఫైర్ మీడియా జూలు విదిలించి దేశాన్ని సుదీర్ఘ కాలం పాటు పరిపాలించిన పార్టీ ముస్లిం పార్టీ అని ముద్ర వేసే ప్రయత్నంలో ఉంటుంది.

అక్కడితో ఆగకుండా జరిగిన మొత్తం నష్టానికి నెహ్రూ బాధ్యుడని..అసలు నెహ్రూ..గాంధీ ఇద్దరూ హిందువులే కాదని విష ప్రచారం అలా చాపకింద నీరులా సాగిస్తూనే ఉంటారు.

జనం చిన్నప్పటి నుంచి చదివినది.. విన్నది.. చూసినదీ మర్చిపోయి ఎక్కడో ఎవరో ఒక పెయిడ్ రైటర్ ఏసీ గదిలో కూర్చుని బిర్యానీ తింటూ..బీరు తాగుతూ రాసిన రాతల్ని నమ్మి తెగ ఫార్వర్డ్ చేసేస్తూ ఉంటారు.ఇవన్నీ ఎక్కడికి దారి తీస్తాయి..అనేది ఎవ్వరూ కూడా ఒక్క క్షణమైనా ఆలోచించరు.

నిన్నగాక మొన్న కాశ్మీర్లో జరిగిన పైశాచిక దాడికి ఇప్పటికే వీలైనంత మేరకు మతం మరక పూసేసారు..

జరిగింది అత్యంత దారుణ ఉదంతం ..మనిషన్న వాడు ఏ దేశం వాడైనా.. మతం వాడైనా ఖండించాల్సిన అతి భయంకర దుశ్చర్య అది.

ఇప్పుడు భారత ప్రభుత్వం ఏం చెయ్యాలి ..సరే..మొదట విచారం...తర్వాత ఖండన.. ఆ తర్వాత ప్రతీకారం తీర్చుకుని తీరుతామని ఒక ప్రకటన..ఇలాంటివి ఏ ప్రభుత్వం హయాంలో అయినా స్వతంత్రం వచ్చినప్పటి నుంచి చూస్తున్నవే...వింటున్నవే..!

నిజమే..దేశాన్ని చాలాకాలం పాటు కాంగ్రెస్ పరిశీలించింది.. ఎన్నో తప్పులు చేసిందే అనుకుందాం.అయితే గత పదకొండు సంవత్సరాలే గాక అంతకు ముందు వాజపేయి నేతృత్వంలో అధికారంలో ఉన్నప్పుడు మాత్రం సమస్య పరిష్కారానికి మీరేం చేశారు. గత ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం తప్ప..

కాశ్మీర్ అంతర్జాతీయ అంశం.. పరిష్కారం కష్టం అని సాకులు చెప్పుకున్నా..దేశంలో త్రిపుర.. బెంగాల్..కొంచెమే అయినా కర్ణాటకలో అరాచకాలు పెచ్చుమీరిపోతుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు ఏం చేస్తున్నట్టు.. జరగనీ.. మనకే మంచిది కదా..ఎన్నికల రాజకీయాలకు పనికి వస్తాయి కదాని గమ్మున ఊరుకోవడం లేదా..మీరు తలచుకుంటే ఎంత..ఏదైనా చెయ్యవచ్చు.. కాని ఎందుకో తాత్సారం. ఎవరో ఒకరి మీద దుమ్మెత్తి పోస్తూ ఉంటేనే రాజకీయ ప్రయోజనాలు...

మళ్ళీ కాశ్మీర్ దుర్ఘటన విషయానికి వస్తే.. శాశ్వత పరిష్కారం విషయంలో ప్రస్తుత సర్కారుకు చిత్తశుద్ధి ఉన్న దాఖలాలు కనిపించడం లేదు. ఏమైనా అంటే గట్టి సమాధానం చెబుతామని అంటున్నారు.దేశం మొత్తం ఇపుడు అలాంటి సమాధానం కోసమే ఎదురుచూస్తోంది. అయితే సామాన్య ప్రజలు ఇప్పుడు ఈ సమస్యని ఇండియా పాకిస్తాన్ వ్యవహారం..కాశ్మీర్ ఉదంతంగా గాక రెండు మతాల మధ్య ఘర్షణగా చూస్తున్న సునిశిత పరిస్థితి. తెగాల్సింది ఉగ్రవాదుల తలలో..లేక పాకిస్తానీయుల తలకాయలో అన్నట్టు గాక మన దేశంలో ఎప్పటి నుంచో ఉంటున్న ముస్లిములవైనా సరే అనుకునేంత భయానకంగా ఉన్నాయి ప్రస్తుత పరిస్థితులు..

మొన్నటి సమస్యకు యుద్ధమే పరిష్కారం అనుకుంటే యుద్ధం అంత చిన్న విషయమేమీ కాదు.. ప్రాణాలు అటే కాదు ఇటూ పోతాయి..బోలెడంత నష్టం. ఇంతా చేసి సమస్య పరిష్కారం అవుతుందా అంటే అదీ జరగదు.మరింత జటిలం అవుతుంది సమస్య.

అలా కాక.. చాలా పెద్ద స్థాయిలో దౌత్య ప్రయత్నాలు జరగాలి..అంతర్జాతీయ వేదికలపై మన అధినేతకు అంత మర్యాద జరిగింది.. ఇంత గౌరవం ఇచ్చారు అని గొప్పలు పోవడం కాదు.

ఆ ప్రతిష్టను పూర్తిగా వాడుకోవాల్సిన తరుణం..సందర్భం ఇది.పొరుగు దేశంపై పూర్తి స్థాయిలో ఒత్తిడి పెంచాలి.. చేస్తున్నది తప్పని చెప్పించాలి. మరో అడుగు ముందుకు వేసి.. ఇదే అదనుగా కాశ్మీర్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోవాలి..

లేదంటే ఎన్ని యుద్ధాలు చేసినా..కాశ్మీర్ సమస్య రావణ కాష్టంలా అలా రగులుతూనే ఉంటుంది..ఈలోగా దేశంలో కూడా అశాంతి..విబేధాలు.. విద్వేషాలు పెరగడమే గాక..ఒక్కమాటలో చెప్పాలంటే అంతర్యుద్ధాలు చెలరేగే ప్రమాదం ఉంటుంది.

భద్రం సుమీ..!

**ఈఎస్కే..**

# హితోపదేశం




రెండువేల సంవత్సరాల క్రిందటి మాట. అశోక చక్రవర్తికి విపరీతమైన రాజ్యకాంక్ష ఉండేది. దురాశ కొద్దీ ఆయన చిన్న రాజ్యమైన కళింగపై దండెత్తాడు.

అయితే ఆయన ఊహించనంత పెద్ద యుద్ధం జరిగింది. కళింగవీరులు ఎందరో రాజ్య రక్షణ కోసం ప్రాణాలు ధారపోసారు తప్ప ఓటమిని మాత్రం అంగీకరించలేదు. ఆ వీరయోధుల రక్తం ఏరులై ప్రవహించింది. యుద్ధభూమి మొత్తం కళేబరాలతో నిండిపోయింది. అవయవాలు తెగి పడి ఉన్నాయి– నెత్తురు మడుగులు...

ఇదంతా చూసిన అశోకుడు ఆలోచనలో పడ్డాడు. "తను చేసింది తప్పు" అన్న ఆలోచన అతనిలో మొదలై, మెల్లగా అతని హృదయాన్ని దహింపజేసే భయంకర జ్వాలగా మారింది. ఆనాటి యుద్ధంలో కళింగరాజ్యపు స్త్రీపురుషులు ప్రదర్శించిన స్థైర్యం అశోకుడిని విచలితుడ్ని చేసింది. అతనిలో వేదన మొదలైంది. కళింగ రాజ్యాన్నే కాదుబీ తాను జయించిన ప్రతి రాజ్యాన్నీ స్వతంత్రంగా విడచి పెట్టాలని నిశ్చయించుకున్నాడు. బుద్ధ భగవానుడి బోధనల సారం ఏమిటో అతనికి కొద్ది కొద్దిగా అర్థమౌతున్నట్లు అనిపించింది.

**గుండెనిండా వేదనతో యుద్ధ భూమిలో తిరగటం మొదలు పెట్టాడు–**

అక్కడ ఒక చెట్టు క్రింద కూర్చొని కనబడింది ఒక ముసలమ్మ. ఆమె జుట్టు రేగిపోయి ఉన్నది. కళ్ళు ఎర్రగా వాచి ఉన్నాయి. భయంకరమైన గొడ్డలిని ఒకదాన్ని రాతి పైన రంగరిస్తూ పదునుపెడుతున్నదా క్రోధ మూర్తి. ఆమె దగ్గరికి వెళ్ళి అడిగాడు అశోక చక్రవర్తి–

"అవ్వా! ఏంచేస్తున్నావు? యీ వయస్సులో, యీ ఎండలో– ఇలాంటి ప్రదేశంలో కూర్చొని నువ్వు చేస్తున్న పనేమిటి? అడవికి పోయి కట్టెలు కొడతావా? " అని.

అవ్వ కోపంతో ఊగిపోయింది. "కాదు నాయనా, కాదు! నా ప్రయత్నం కట్టెపుల్లల కోసం కాదు! నా కొడుకులందరినీ పొట్టన పెట్టుకొన్న రాక్షసుడు– ఆ అశోకుణ్ణి రేపటి యుద్ధంలో హతమార్చనున్నాను నేను. నాతో పాటు నాలాంటి వేలాది తల్లుల ఉసురు పోసుకున్న ఆ దుర్మార్గుడు ఊరికే చావడు! ఈ గొడ్డలికి ఎంత పదును పెడతానంటే, దీనితో ఒక్క వేటుకు వాడి తల తెగి పడాలి!" అని అరిచింది.

ఆవిడ క్రోధాన్ని చూసి అశోకుడి గుండెలోంచి శోకం తన్నుకొచ్చింది. ఇంతమంది తల్లులకు గర్భశోకం కల్గించిన తను నిజంగా శిక్షకు పాత్రుడే అనిపించింది. కొంచెం సేపు అతని నోట మాట రాలేదు. తరువాత అన్నాడు "అశోకుడు మగధ సామ్రాట్టూ, మహాయోధుడున్నూ. ముసలి దానివి, నువ్వు వాడిని ఏం చేస్తావు?" అని.

అవ్వ నవ్వింది– ఆ నవ్వులోని శోకం అశోకుడి హృదయాన్ని పిప్పి పిప్పి చేసింది– "కళింగ స్త్రీల శౌర్యం నీకు తెలీదల్లేఉంది నాయనా! మూడు కాళ్ల ముసలిదైనా పగవాడిని మూడు చెరువుల నీళ్లు త్రాగించగలదు. అశోకుడు గెలిచే కళింగలో నరపురుగు అన్నదే ఉండదు చూస్తుండు!" స్థిరంగా పలికింది అవ్వ.

అశోకుడి కన్నీరు కాల్వలైంది. "అవ్వా! నువ్వన్నట్లు ఆ దుర్మార్గుడు రాక్షసుడే! వాడికి ఏ శిక్ష విధించినా చాలదు. వాడి పాపానికి వేరే నిష్కృతి లేదు" అన్నాడు దగ్గుత్తికతో.

"రేపు రానివ్వు వాడిని! కనిపించగానే వాడిని ఎలా యీ గొడ్డలికి బలి చేస్తానో చూడు" ఆవేశంతో ఊగిపోయింది అవ్వ.

అశోకుడు ఒక నిర్ణయానికి వచ్చాడు. అన్నాడు– "అవ్వా! ఒక్క క్షణం ఆలోచించు. నువ్వు ఆ అశోకుడి ప్రాణాలు తీస్తే ఆ క్షణంలోనే నీ ఆగ్రహం చల్లారి పోతుందిబీ వాడికి ఇక మరే బాధా ఉండదు. అట్లా కాకూడదు. వాడు బ్రతికే ఉండాలి– బ్రతికి ఉన్నన్ని రోజులూ వాడు నేలమీద పొర్లాడుతూ చిత్రహింసను అనుభవించే మార్గం చూడు. అట్లా జరిగితే తప్ప వాడి ఈ పాపాగ్ని చల్లారదు" అన్నాడు అశోకుడు.

"అయితే వాడి కాళ్లు నరుకుతాను. అటు ప్రాణాలూ పోక, ఇటు కాళ్ళూ లేక వాడు చిత్రహింసలు అనుభవించాలి!" కసిగా అంది అవ్వ.

అశోకుడు తలవంచుకొని నిలబడ్డాడు– "అవ్వా! ఆ కసాయి అశోకుడు వీడే! ఇదిగో, ఇక్కడే– నీ కళ్ల ముందు ఉన్నాడు. తెగనరుకు, వాడి కాళ్ళు!" అన్నాడు నెమ్మదిగా.

అవ్వ తలెత్తి చూసింది. మాసిన వస్త్రాలతో, ఎర్రని తలపాగాతో కన్నీళ్లు కార్చుతూ దీనంగా నిలబడ్డ అశోకుడు కనిపించాడు.

చాలాసేపటివరకూ ఆ అవ్వ ఏమీ మాట్లాడలేదు. తర్వాత అన్నది– "నువ్వు చేసినది మామూలు తప్పు కాదు. రాజ్య కాంక్షతో ఇంతమందిని బలి తీసుకున్నావు. నిజంగానే నీకు ఏ శిక్ష వేసినా చాలదు. అయితే నువ్వు ఈనాడు నిజంగా పశ్చాత్తాపంతో పరితపిస్తున్నావని అర్థమైంది నాకు. పశ్చాత్తప్తులను శిక్షించరాదు.

నువ్వు కూడా నా కుమారులవంటివాడివే– ఏమంటే, నా కుమారులు దేశంకోసం వీరమరణం చెందారుబీ నువ్వు వాళ్లందరి ఉసురూ పోసుకొని హంతకుడివైనావు. అయినా పశ్చాత్తాపం చెందిన నిన్ను నేను ఏమీ చెయ్యను. పో, ఇక్కడినుండి" అని కన్నీళ్ళపాలైంది.

"అవ్వా! నా కాళ్లు నరికి నా అహంకారాన్ని పటాపంచలు చెయ్యి. లేదంటే నా పాపానికి నిష్కృతి లేదు" అశోకుడు ఆమె పాదాలపై పడ్డాడు. దు:ఖంతో అతని గొంతు పూడిపోయింది.

"నాయనా! లే! పో! ధర్మాన్ని రక్షించు. అశాశ్వతమైన భోగ భాగ్యాలకోసం వెంపర్లాడకు. సంపద తృణప్రాయం. దానిమీద మోహాన్ని వదిలిపెట్టు. ప్రాణికోటికి శాంతినిచ్చే పనులు చేపట్టు. బాటలకు ఇరువైపులా చెట్లు నాటించు. వైద్యశాలలు నిర్మించు. ప్రజలకు కడుపునిండా కూడు పెట్టు. ఎందరు స్త్రీలు భర్తల కోసం, ఇంకెందరు బిడ్డలు తండ్రుల కోసం, ఎందరు తల్లులు బిడ్డల కోసం దు:ఖిస్తున్నారో తలచుకో. ప్రాణి హింస విడనాడు. ముందుకు సాగిపో" అంటూ దారి చూపింది అవ్వ.

అశోకుడికి కర్తవ్యం తెలిసి వచ్చింది.

# గాడిద బద్ధకం



ఒక ఊరిలో ఓ రైతు పొలం పనులకు గాడిదని ఉపయోగించేవాడు. పొలం దున్నడం, కుప్ప నూర్చడం, పొలం నుండి పంట కళ్లానికి చేర్చడం, ధాన్యం బస్తాలు ఇంటికి చేర్చడం వంటి పనులు అన్నీ ఆ గాడిదతోనే చేయించేవాడు. గాడిదకు తిన్నంత ఆహారం పెట్టేవాడు. దాన్ని ఒక జంతువులా కాకుండా తన ఇంటి సొంత మనిషిలా చూసు కునేవాడు. కాని ఆ గాడిదకు ఒక చెడ్డ అలవాటుంది. దానికి బద్ధకం ఎక్కువ. పని చేయడానికి ఇష్ట పడేదికాదు. ఒక్కోసారి పని తప్పించుకోవటానికి అనారోగ్యంలా నటించేది. రైతుతో సేవలు చేయించుకునేది.

ఇలా బాగా బద్ధకానికి అలవాటు పడిన గాడిద, రైతు నుండి ఏ మాత్రం పనిలేని చోటుకి వెళ్లిపోవాలనుకునేది. తగిన సమయం కోసం ఎదురు చూసేది. ఒక రోజు రైతు పొలంలోకి రాజు గారి గుర్రం ఒకటి మేత మేయడానికి వచ్చింది. 'ఆ గుర్రంతో రాజు గారి గుర్రంశాలకు నేను కూడా చేరుకుంటే భలే ఉంటుంది. అక్కడ ఎక్కువ గుర్రాలు ఉంటాయి. అన్ని గుర్రాల మధ్య పని తేలికగా తప్పించుకోవచ్చు. ఆకారంలో నేను కూడా గుర్రం లాగే ఉంటాను కదా!' అనుకుంది.

గుర్రంతో మాటలు కలిపింది. 'ఇక్కడ పని ఎక్కువ. ఆహారం అసలు పెట్టడం లేదు. రైతు సరిగా చూసుకోవడం లేదు' అని అబద్దాలు చెప్పి ఏడ్చింది. గుర్రం 'సరే' అంది. సాయంత్రం గుర్రం లాగే తయారై రాజుగారి గుర్రం శాలకు చేరుకుంది. అక్కడా దాంతో గాడిద చాకిరీ చేయించారు. పైగా రైతు దగ్గర ఉన్నంత స్వేచ్ఛ ఆ గుర్రంశాలలో గాడిదకి దొరకలేదు. పైగా కొట్టి మరీ పరుగులు పెట్టిస్తున్నారు. ఆయాసంతో దానికి నీరసం వచ్చేసేది.

ఒక రోజు ఆ గుర్రాలశాల నుండి ఎలాగైనా తప్పించుకోవాలని అనుకుంది. కాపరి వచ్చినప్పుడు ఓండ్రించింది. అంతే కాపరి దాన్ని గుర్రాలశాల నుండి తరిమికొట్టాడు. బతుకుజీవుడా అనుకుంటూ గాడిద రైతు పొలం వైపు పరుగు లంకించుకుంది. ఆ రోజు నుండి రైతు చెప్పిన పనులు బుద్ధిగా చేసింది. తప్పిపోయిన తన గాడిద తిరిగి వచ్చినందుకు రైతు కూడా చాలా సంతోషించాడు.

**రాళ్లబండి సంగంనాయుడు,**
**జరజాపుపేట, విజయనగరం,**
**94909 35258.**

# కంగారు పడొద్దు



గుడిలో కొబ్బరికాయ కొట్టేటప్పుడు అది పాడై పోయిందని తెలిస్తే మనసు ఎంతో బాధపడుతుంది. జరగరానిదేదో జరిగిందని బాధపడతాం. ఎక్కడ ఏ తప్పు జరిగిందో, ఏం జరుగుతుందో అని పరి పరి విధాలా ఆలోచిస్తాం. ఇది సహజం.

అయితే ఓ ఆలయ అర్చకులు చెప్పిన మాటలతో ఊపిరి పీల్చుకోవచ్చు. ఆయన చెప్పే మంచి మాటలు పాజిటివ్ ధోరణిలో ఉన్నాయి. అవేంటో చూడండి.....

కొబ్బరికాయ పాడై పోయిందని బాధపడకండి. ఆందోళన చెందకండి. దిష్టి వంటివేవైనా ఉంటే ఇటువంటి వాటితో పోతాయి. భగవంతుడి సన్నిధిలో ఏం జరిగినా అది మంచికే అని అనుకోండి. అంతేతప్ప కంగారు పడకండి.

ఆయన చెప్పిన ఈ మాటలు ఉత్తమం. నిజం కూడా. ఇందులో ఏముంది, ఇంకొక కొబ్బరికాయ కొనుక్కొచ్చుకుని కొట్టండి. మీ జీవితం ఉన్నతంగా ఉంటుందంటారాయన.

బాధ పడే మనసుకి దేవుడే వచ్చి నాలుగు మంచి మాటలు చెప్పి దీవించేడా అన్నట్లనిపిస్తుంది. మనసూ తేలికవుతుంది.

వెలిగించిన దీపం ఆరిపోయినా, కర్పూరం ఆరిపోయినా ఆందోళన తగదు. చేసే పనిలో అప్రమత్తంగా ఉండాలి, ఆలోచించి చెయ్యాలని దేవుడు చెప్పినట్లు అనుకోవాలి. అంతేతప్ప మరొకటి కాదన్నది ఆ అర్చకుల మాట.

**– యామిజాల జగదీశ్**

2nd pages.qxd 4/26/2025 7:49 PM Page 5



# కేంద్ర ప్రభుత్వం పథకాల లబ్ధి సామాన్యులకు చేరుకోవాలి

## దిశ కమిటీ సమావేశంలో శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ.,సి.ఎమ్.రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** కేంద్ర ప్రభుత్వం అములు చేస్తున్న అభివృద్ధ, సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందరికి అందేలా చూడవలసిన భాధ్యత జిల్లా అధికారి యంత్రాంగం పై వుందని అనకాపల్లి లోక సభ్ సభ్యులు సి.యం. రమేష అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా స్ధాయి కమిటీ సమీక్షా సమావేశము ఎంపీ సి. ఎమ్. రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభా స్పీకర్ అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ శాఖల వారిగి జిల్లాలో అమాలవుతున్న సంక్షేమం, అభివృద్ధి గురించి కమిటీ సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ., సి.ఎమ్.రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మరియు కేంద్ర ప్రయోజిత పథకములపై జరిగిన సమీక్షలో రైల్వేలు , జాతీయ రహదారులు , నాబార్డు మరియు బి.యస్.యన్.యల్ మరియు యన్.టి.పి.సి , ఎ.పి.ఐ.ఐ.సి , ఖాధి పథకలపై, ఈశ్రమ్ పోర్టల్ , డ్వామ, డి.ఆర్.డి.ఎ., స్కిల్ డెవలప్ మెంట్ గృహనిర్మాణము , గ్రామీణ నీటిసరఫరా, పంచాయితీరాజ్ రోడ్లు పై సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా అభివృద్ధి పై హెూం శాఖ మంత్రి మరియు శాసనసభ స్పీకర్ సూచన మేరకు అనేక ప్రతిపాధనలను సమీక్షించి వాటి అమలుకు కృషి చేయుట జరుగుతుందని ఆయన తెలిపారు . ఈ సమావేశము నందు ముఖ్యంగా నాబార్డు పథకములో మంజూరై అసంపూర్తిగా ఉన్న అంగన్ వాడీ సెంటర్లను పూర్తి చేయుటకు 9 కోట్లు రూపాయలు మంజూరు చేసి పూర్తి చేయుట జరుగుతుందని మరియు అన్ని గ్రామాలలో త్రాగు నీటి ఇబ్బందులు తలెత్త కుండా మినరల్ వాటర్ ప్లాంట్లు కొరకు ఎంపీ నిధులు నుండి గాని సి.యస్.ఆర్. నిధులు నుండి గాని మంజూరు చేయుట జరుగుతుందని అయన తెలిపారు. అందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ని కోరారు, అనకాపల్లి జిల్లాలో చెడు అలవాట్లుకు లోనై ఉన్న యువతను సరియైన మార్గములో మార్చుటకు డిఎడిక్షన్ సెంటర్ కు సౌకర్యములు కల్పించుటకు మరియు నర్సీపట్నము నందు కొత్తగా డి ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. తదుపరి జిల్లాలో ఉన్న ఒకే ఒక్క కేంద్రియ విద్యాలయమునకు అదనంగా అనకాప్లలి పార్లమెంట్ నియోజక వర్గములో ని 7 అసెంబ్లీ నియోజకవర్గల్లో ప్రతి సంవత్సరము రెండు కేంద్రియ విద్యాలయ సంస్ధను నెలకొల్పుటకు కృషి చేస్తామని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గం మొత్తము సి.సి.టి వి కెమేరాలు ఏర్పాటు చేసి నేర నిరోధ జిల్లా గా కృషి చేయుట జరుగుతుందని అయన తెలిపారు. జిల్లాలో పంచాయితీలలో నిధులు ధుర్వినియోగంపై పూర్తి స్ధాయి విచారణ చేసి భాద్యులపై తగు తగు చర్యలు తీసుకొనుటకు సభా ముఖంగా ప్రకటించారు.స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మేజర్ పంచాయితీలు మరియు మున్సిపాలిటీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి త్రాగునీరు, మజ్జిగను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇరిగేషన్ కాలువలకు లైనింగ్ పనులు, చెరువుల పూడికతీత వంటి పనులను వేసవిలోనే చేపట్టాలని సూచిస్తూ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఆర్జిఎస్ ద్వారా పూర్తయిన సిమెంట్ రోడ్ల పనులను రికార్డు చేయడంలో ఏఈల కొరత ఉన్నందున, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సేవలను వినియోగించి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. 2022-2023 సంవత్సరాల్లో మంజూరు అయిన 32 అంగన్వాడీ భవనాలు ఇంకా పూర్తికాలేదని, ముందుగా వాటిని నిర్మించి వాడుకలోకి తీసుకురావాలని అన్నారు. వికలాంగుల పెన్షన్ల విషయానికి వస్తే, నర్సీపట్నం నియోజకవర్గంలో 4,635 పెన్షన్లు ఉన్నాయని పేర్కొంటూ, వాటిపై రీ వెరిఫికేషన్ చేసిన తరువాత తప్పుడు పెన్షన్లు ఎన్ని ఉన్నాయో తెలియజేయాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తప్పుడు సర్టిఫికేట్లు ఇచ్చిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి, పెందుర్తి, యలమంచలి, వి.మాడుగుల శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, బండారు సత్యన్నారాయణ మూర్తి, సుందరపు విజయ కుమార్, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి, పి. నారాయణమూర్తి , జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు, ఎంపీపీలు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్లాంట్లు నిర్మాణం తో ఆదివాసీ హక్కుల ఉల్లంఘన

## చింతలపూడి మారిక గ్రామాలు కాలిచెయించే పనిలో అదాని మనుషులు



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా 7,400 మెగావాట్ల సామర్థ్యంతో పంప్ట్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఉత్తరాంధ్ర ఏజెన్సీ, ప్రాంతాలలో-రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్ల గొట్టేందుకు తీవ్ర మైన ప్రయత్నం చేయడం దారుణం చింతల పూడి మారిక గ్రామాలను కాలి చేయించే పని అదాని మనుషులు ఉన్నారని దీన్ని ప్రతిఘటించకతప్పదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుడి వెంకన్న పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టులు సామర్థ్యం- దాని కేటాయింపులు పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు మండలంలో కురుకుట్టి పి.ఎస్.పి (1,200 మెగావాట్లు), పాచిపెంట మండలంలో కర్రివలస పి.ఎస్.పి (1,000 మెగావాట్లు) ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలంలోని పెదకోట పి.ఎస్.పి 2024 ఆగస్టులో దాని సామర్థ్యాన్ని 1,500 మెగావాట్లు నుండి 1,800 మెగావాట్లకి పెంచింది. నవయుగ కంపెనీకి గుజ్జిలి పి.ఎస్.పి (1,500 మెగావాట్లు), చిట్టాంపాడు పి.ఎస్.పి (800 మెగావాట్లు) కేటాయించారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్కు చింతపల్లి, కొయ్యూరు మండలాల్లోని యర్రవరం పి.ఎస్.పి (1,200 మెగావాట్లు) వేపాడ మండలం మారిక దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ శారదా నదిపైన కేటాయించారు.

1/70 చట్టాన్ని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయి. ముఖ్యంగా పెసా లోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసేకరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్ట్ సమాచారాన్ని మండల ప్రజా పరిషత్కి సమర్పించాలి.ఈ సమాచారంలో సమగ్ర ప్రాజెక్ట్ రూపురేఖలు, సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు,కొత్త స్థిర నివాసుల గురించి సమాచారం, వారి తెగలపై సామాజిక ప్రభావం, ప్రభావిత వర్గాలకు ప్రతి పాదిత పరిహారం వంటివి ఉండాలి. అప్పుడు ఎంపిపి చట్ట బద్ధంగా ప్రభావిత గ్రామ పంచాయతీ, గ్రామ సభలతో సంప్రదించి వారి అంచనాలు, సిఫార్సులను సేకరించాలి. ఈ సంప్రదింపుల తర్వాత, ఎం.పి.పి ఈ సిఫార్సులను ఏకీకృతం చేసి, భూసేకరణ అధికారికి తుది సిఫార్సును సమర్పించాలి. వారు ఈ సిఫార్సులకు కట్టుబడి ఉండాలి. లేదా తేడా చేస్తే వివరణాత్మక రాతపూర్వక సమాధానం అందించాలి. ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 6, వ్యక్తిగత, కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్యవేక్షించడానికి గ్రామసభను ప్రాథమిక అధికారంగా స్పష్టంగా పేర్కొంటుంది. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభ పాల్గొనాలని ఎఫ్.ఆర్.ఏ నిర్దేశిస్తుంది. అంతేకాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులను నియంత్రించడానికి, వన్యప్రాణులు-జీవవైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుంది. ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియను దాటవేశారు. ఈ పి.ఎస్.పిలకు సంబంధించి, ఎటువంటి సమాచారం అందించబడలేదు. ఎటువంటి చర్చ జరగలేదు. పారదర్శకత లేదు. ఈ ప్రాంతాల్లోని ఆదివాసీలకు ఉద్దేశపూర్వకంగా దీన్ని గోప్యంగా ఉంచారు. ఆదివాసీ తెగల నుండి సంప్రదింపులు, సమ్మతి లేకపోక పోయిన,షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్) చట్టం ద్వారా నిషేధం. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్ట లేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొంది. అంతే కాకుండా, ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికీ టి.ఎ.సి ని నియమించలేదు. ఈ ఏడు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థానభ్రంశం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం గురించి ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తుంది.

**అటవీ, వ్యవసాయ భూమి సేకరణ**

యర్రవరం ప్రాజెక్టుకు అత్యధికంగా 735.63 ఎకరాలు, తరువాత గుజ్జిలి 673.13 ఎకరాలు, పెదకోట 499.44 ఎకరాలు, కురుకుట్టి 422.99 ఎకరాలు, కర్రివలస 377.99, చిట్టంపాడు 500 ఎకరాలు మారిక చింతలపూడి 650ఎకారాలు అవసరం. మొత్తం ఉద్దేశించిన భూ సేకరణకు ప్రభుత్వ ప్రణాళిక సిద్ధం చేసింది. కానీ వాస్తవానికి సుమారు పది వేల ఎకరాల అటవీ, వ్యవసాయ భూమికి నష్టం జరిగే అవకాశం ఉందని ఆదివాసీ తెగలు అందోళన చేస్తున్నాయి,భూసేకరణ సమస్యకు మించి, స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధారపడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ కోణం రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తాయి.విటిని నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుతుందని తెలిపారు, చింతలపూడి మారిక మధ్య లో అదాని గ్రూపు సంస్థలు మారిక చింతలపూడి గ్రామాలను కాలిచెయించే ప్రయత్నం ముమ్మరం చేశాయి దీనిపై రైవాడ ఆయకట్టు రైతులు గిరిజన పోరాటం చేయడం అవసరం దీనికి అన్ని తరగతులు ప్రజలు సిద్ధం అయ్యి అదాని సంస్థను తరిమి కోట్టవలసిన అవసరంఎంత అయిన ఉంది

ఇంకా ఆందోళన కరమైన విషయం ఏమిటంటే, ఈ ప్రాజెక్టులలో ఆదివాసీలు తమ జీవనోపాధి కోసం నిర్మించుకున్న గృహలు వ్యవసాయం భూములు విధ్వంసం అవుతాయి జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుంది అందుకనే గిరిజనులు పోరాటాలకు సిద్ధం కావాలని వెంకన్న ప్రకటన లో పిలుపునిచ్చారు.

## ఐదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న గంజాయి స్మగ్లర్ అరెస్ట్




**గొలుగొండ/నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** గత 5 సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, దేగల పాలెం గ్రామానికి చెందిన గంజాయి స్మగ్లర్ వంతల సుందర్రావును శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. 2021లో గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 36 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తూ, పోలీసులను చూసి గంజాయిని, రెండు మోటార్ సైకిళ్లను వదిలేసి తప్పించుకు పారిపోయాడని తెలిపారు. నాటి నుండి పోలీసులు ఎంత ప్రయత్నించినా అతని ఆచూకీ తెలియ రాలేదన్నారు. మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్ చిరునామా పరిశీలిస్తే ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ మారుమూల ప్రాంతంలో ఉన్నట్లు తేలిందన్నారు. గొలుగొండ ఎస్సై రామారావు, సిబ్బంది గత ఐదేళ్లుగా పరారీలో ఉన్న నిందితుడి ఆచూకీ కనిపెట్టి ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ లోని మారుమూల ప్రాంతంలో తన పర్యవేక్షణలో శుక్రవారం అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. కాగా గత 5 సంవత్సరాలుగా పరారీలో ఉన్న నిందితుడిని చాకచక్యంగా అరెస్టు చేసిన గొలుగొండ ఎస్సై రామారావు, మరియు సిబ్బందిని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా , నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించి, నగదు ప్రోత్సాహం అందజేశారని సీఐ తెలిపారు. గంజాయి పండించడం, రవాణా చేయడం, అమ్మడం, కొనడం, కలిగి ఉండడం , గంజాయి సేవించడం చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ హెచ్చరించారు.

# వేంపాడులో 5 మెగా వాట్ల విద్యుత్ ట్రాన్ ఫార్మర్ ప్రారంభం

- రైతన్నల కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని రూ. కోటి 50 లక్షలతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు
- సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, హెూం మంత్రి అనిత కి, కృతజ్ఞతలు
- మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత కృషితో రైతన్నల యొక్క కష్టాలను అధిగమించడానికి సుమారు కోటి యాభై లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన వేంపాడులో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ప్రారంభించడం జరిగిందని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.మండలంలో వేంపాడు సబ్ స్టేషన్లో 5 మెగా వాట్ల విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ని ఆయన కూటమి శ్రేణులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో రైతన్నలు కరెంటు కష్టాలతో తీవ్ర అవస్థలు పడే వారిని, కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే రైతన్నల కష్టాలను తీర్చి పగటిపూట రైతులకు 9 గంటలు విద్యుత్ ఇస్తున్నారని తెలిపారు. వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రైతులకు లో వోల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో హెూంమంత్రి అనితమ్మ కృషితో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటుకి కృషిచేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి రైతుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రైతన్నలకి మేలు జరుగుతుందని, మండలంలో మెరక గ్రామాల్లో ఉన్న కరెంటు కష్టాలను త్వరలోనే తీర్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయిన రైతన్నల కష్టాలను తీర్చిన విద్యుత్ శాఖాధికారులకి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, కురందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, నానేపల్లి రాఘవ, వైబోయిన రమణ, వెలగా శ్రీనివాసరావు, అమలాపురం సర్పంచ్ శంకర్రావు, ఎర్రిపల్లి అప్పలరాజు, పల్లా రాంబాబు, శివరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం ఏసు బోధనలు అందరికీ ఆదర్శం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మేడ గది ప్రార్థన మరియు సౌవార్తిక సహవాసం, ఇసుకతోట వారి ఆధ్వర్యంలో మూడు రోజుల వార్షిక ఉజ్జీవ సభలు ప్రారంభమైనాయి. రెండవ రోజు కార్యక్రమంలో ప్రధాన వక్త పాస్టర్ ఏ.సుకుమార్ మానవ జీవ పరిణామ సిద్ధాంతంను వివరిస్తూ నిజమైన దేవుడు ఎవరనే దాని మీద విస్తృతంగా వివరించారు. రెవ.డా.డి.ఇనాక్ దేవుని పట్ల మానవుడు ఏవిధంగా నడుచుకోవాలనే అంశం గూర్చి మాట్లాడారు. సంఘ విశ్వాసులతో పాటు ఇతర గ్రామీణ ప్రాంతాల నుండి క్రైస్తవ సోదరులు హాజరయ్యారు. స్థానిక సంఘ అధ్యక్షులు పాస్టర్. ఎస్.దేవ ప్రసాద్ , సంఘ పెద్దలు రమ్య రాజు, పి.రామారావు, మాణిక్యం, ప్రేమ్ బాబు ,ఇతర సంఘ పెద్దలు, స్త్రీల సమాజం అధ్యక్షురాలు పి.పుష్పలత పాల్గొన్నారు .క్వయర్ పార్టీ వారు , సండే స్కూల్ బాలలు శ్రావ్యమైన క్రైస్తవ గీతాలను ఆలపించారు.

## విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

### డీఎస్సీ జీకే

1.డిస్కవరీ అఫ్ ఇండియా పుస్తకాన్ని రాసింది ఎవరు
జవహర్ లాల్ నెహ్రూ
2.గురుత్వాకర్షణ ను ఎవరు కనుగొన్నారు
న్యూటన్
3.నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు
రవీంద్ర నాథ్ ఠాగూర్
4.ద్రోణాచార్య అవార్డు దేనికి సంబంధించింది
క్రీడలు
5.ఖజురహెూ ఎక్కడ ఉంది
మధ్య ప్రదేశ్
6.భూమికి ఉన్న ఉపగ్రహం
చందమామ
7.గాంధీ చిత్రం లో గాంధీ పాత్రను ఎవరు పోషించారు
బెన్ కింగ్లిస్
8.ఉపాధ్యాయ దినోత్సవం ఎప్పుడూ జరుపు కుంటారు
సెప్టెంబర్ 5
9.అధిక సంఖ్యలో అను రియాక్టర్లను కలిగియున్న దేశం
అమెరికా
10.శ్వేత విప్లవం దేనికి సంబంధించింది
పాలు
11.మహామాన్య బిరుదు ఎవరికి కలదు
మదన్మోహన్ మాలవ్య
12.రేడియం దీని నుండి లభిస్తుంది
పిచ్ బ్లెండ్
13.భారత దేశం ప్రయోగించిన తొలి ఉపగ్రహం
ఆర్య భట్ట (1975 ఏప్రిల్ 19)
14.పెద్ద ఆపిల్ అని ఏ సిటీ నీ పిలుస్తారు
న్యూయార్క్
15.దోమలు ఎక్కువగా ఉన్న దేశం
బ్రెజిల్

డా. జె వి ప్రమోద్ కుమార్
9490833108

### డీఎస్సీ జనరల్ నాలెడ్జ్

1.వినియోగదారుల రక్షణ చట్టం ఏ పేరుతో ప్రసిద్ధమయింది?
**జవాబు :** సి ఓ పి ఆర్ ఏ కోప్రా వినియోగదారుల రక్షణ చట్టం 1986

2. బంగారానికి ప్రసిద్ధమైన నగరం!?
**జవాబు :** ఎల్ డొరాడో

3. ఇతర వస్తువులను తయారు చేయడానికి ముడి పదార్థాలుగా తమ ఉత్పత్తులను సరఫరా చేసే పరిశ్రమలను ఏ పరిశ్రమలు అంటారు?
**జవాబు :** మౌలిక పరిశ్రమలు ఉదా: ఇనుము,ఉక్కు పరిశ్రమలు

4. WTO ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది!?
**జవాబు :** జెనీవా (స్విట్జర్లాండ్)

5. వరి పంటకు అవసరమైన ఉష్ణోగ్రత వర్షపాతములు ఎంత!?
**జవాబు :** 25 డిగ్రీల సెల్సియస్ 100 సెంటీమీటర్ల సగటు వర్షపాతం

6.బైరుదేవ్ ద కావ్ సాంక్చురీ ఏ రాష్ట్రంలో ఉంది!?
**జవాబు :** రాజస్థాన్ ఆల్వార్ జిల్లాలో

7. దామోదర్ ర్యాలీలో పశ్చిమబెంగాల్ జార?ండ్ ఝూరియా, రాణిగంజ్ బొ కారాలలో ఉన్న ఒక్కక్షేత్రాలు ఏ రకపు బొగ్గుకు ప్రధాన వనరులు!?
**జవాబు :** గోండ్వానా

8. వివిధ దేశాలను వర్గీకరించడంలో ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ప్రధాన ప్రమాణము ఏమిటి!?
**జవాబు :** సగటు తలసరి ఆదాయము

9. బ్రిటన్ ఫుడ్స్ కవలలైన ఐఎంఎఫ్ అంతర్జాతీయ ద్రవ్యనిధి మరియు ప్రపంచ బ్యాంకులో ఏర్పాటు ఒప్పందం ఎప్పుడు ఎక్కడ జరిగింది?
**జవాబు :** యూఎస్ఏలోని న్యూ హాం సైడ్ లో బ్రెటన్న ఉ డ్స్ లో

10. భారతదేశంలో సగటు ఆయుర్దాయం ఎంత!?
**జవాబు :** 69.7 సంవత్సరాలు

11. ఆఫ్రికన్ పశువులలో మూడు వంతుల పశువులను నాశనం చేసిన వినాశన కరమైన పశువుల వ్యాధి ఏది?
**జవాబు :** రెండర్ పె స్ట్

12. ప్రింట్ రెవల్యూషన్ అంటే ఏమిటి!?
**జవాబు :** హ్యాండ్ ప్రింటింగ్ నుండి మెకానికల్ ప్రింటింగ్ కు మారడాన్ని ప్రింట్ రివల్యూషన్ అంటారు 15వ శతాబ్దంలో ఐరోపాలో వచ్చింది


13. భారతదేశపు మొదటి నూలు మిల్లు ఎప్పుడు ఎక్కడ స్థాపించబడింది?
**జవాబు :** 1854, ముంబయి లో

14. భారతదేశపు మొదటి జూట్ మిల్లు ఎప్పుడు ఎక్కడ స్థాపించబడింది? జవాబు:1885 కోల్కతా దగ్గర రి షాలో

15. హెచ్డిఆర్ మానవ అభివృద్ధి నివేదిక ప్రపంచవ్యాప్తంగా మానవ అభివృద్ధిని తెలిపే వార్షిక నివేదికను ఎవరు ఇస్తారు!?
**జవాబు :** యుఎన్డిపి యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ వారు

. - బొల్లిపో మధు శేఖర్

## పహల్గం ఉగ్రదాడి లో చనిపోయిన విశాఖ వాసి చంద్రమౌళి పాడే మోసిన అనకాపల్లి ఎం.పీ సి.ఎం రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పహల్గామ్ ఉగ్రదాడిలో బలైన విశాఖపట్నం కు చెందిన చంద్రమౌళి అంత్యక్రియల్లో భాగంగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ మరియు శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులు తో కలసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ చంద్ర మౌళి పార్థివ దేహానికి నివాళులు తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరంఅంతిమ యాత్రలో పాల్గొని రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలసి పాడె మోసి ఘననివాళులు అర్పించారు.

# నవరసభరితం లక్ష్మీ దీపిక నృత్యం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ప్రసిద్ధి చెందిన శ్రీ నూకంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలలో భాగంగా 28వ రోజు గురు వారం రాత్రి జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో రాజమహేంద్రవరం కు చెందిన రాధాకృష్ణ కళాక్షేత్రం విద్యార్థిని లక్ష్మీ దీపిక చేసిన నృత్య ప్రదర్శన నవరసభరితంగా సాగింది. ఆమె హావాభావాలు అలవోకుగా ప్రదర్శిస్తూ ప్రేక్షకుల ప్రశంసలను పొందారు. వీరి బృందం రామచరితను కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. అలాగే శ్రీ లలితా స్కూల్ ఆఫ్ డాన్స్ హైదరాబాద్ చిన్నారులు చేసిన ప్రదర్శన కూడా ఆహుతులను ఆకట్టుకుంది.. అలాగే జబర్దస్త్ ఫేమ్ పిఎన్ వి సత్యనారాయణ (సత్తిపండు) స్థానిక కళాకారులతో చేసిన హాస్యవల్లరీ కార్యక్రమం ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పీలా నాగ వెంకట సత్యనారాయణ (జబర్దస్త్ సత్తిపండు), కేపీవి రమణయ్య, సబ్బవరపు గణేష్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్, పంచదార్ల సూరిబాబు లక్ష్మి, పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాకారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ జబర్దస్త్ నటుడు సత్తిపండు మాట్లాడుతూ మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ పర్యవేక్షణలో శ్రీ నూకంబికా అమ్మవారి ఉత్సవాలు రాష్ట్ర ప్రజలను ఆకట్టుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నూకాంబికా దేవస్థాన చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ ధర్మకర్తలుసూరే సతీష్, , కాండ్రేగుల రాజారావు నిర్వాహకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి, సకల గోవింద్, గండేపల్లి మురళి లు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాలు మెరుగుకు పటిష్టమైన చర్యలు

## ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ జెసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):-** మెరుగుపరచడానికి గిరిజన విద్యార్థుల విద్యాప్రమాణాలు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని ఐటిడి ఏ ఇంచార్జి పి. ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. సప్లమెంటరీ పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. 11 మండల విద్యాశాఖాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులతో శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పది ఫలితాలు, సప్లమెంటరీ పరీక్షలకు ఫీజులు చెల్లింపులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 వ తేదీ నుండి పది ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. వచ్చే ఏడాది నుండి ప్రతీ మండలంలో సూపర్ 50 తరగతులు విద్యాశాఖాధికారులు, నిర్వహిస్తామన్నారు. సహాయ గిరిజన మండల సంక్షేమాధికారులు సమన్వయంతో గిరిజన విద్యా సంస్థలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి కృషి చేయాలని ఆదేశించారు. జీరో పర్సంటేజి వచ్చిన పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. పాడేరు ఐటిడి ఏ పరిధిలో 11472 మంది విద్యార్థులలో 4704 మంది విద్యార్థులు పది పరీక్షలలో పెయిలయ్యారన్నారు. వీరందరికి సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈనెల 30 వతేదీలోగా ఫీజులు చెల్లించాలని అన్నారు. పెయిలైన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద పెట్టి సబ్జెక్టుల వారిగా తగిన శిక్షణ అందించాలన్నారు. ఎటిడబ్ల్యూ ఓలు, ఎం ఇ ఓలు ప్రతి రోజు మూడు పాఠశాలలను సందర్శించి బోధనా ప్రక్రియను పరిశీలించాలన్నారు. జీరో పర్సంటేజి పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలలు తనిఖీ చేసినపుడు పాఠ్యాంశాల పై విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబట్టాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని విద్యా సంస్థలను మండల విద్యాశాఖాధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎం ఇ ఓల మాట వినక పోతే సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. టీచర్లకు వచ్చే ఏడాది వర్కుషాపు నిర్వహిస్తామని అన్నారు. ప్రతీ నెలా విద్యార్థులకు యూనిట్ పరీక్షలు పెట్టాలని చెప్పారు. పదివ తరగతి విద్యార్థుల పైనే కాకుండా 6వ తరగతి విద్యార్థుల నుండి విద్యా సామర్థ్యాలు పరిశీలించాలని చెప్పారు. మండల కమిటీ ఏర్పాటు చేసి పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, సమగ్ర శిక్ష ఎపిసి డా. స్వామి నాయుడు, 11 మండలాల ఎం. ఇ. ఓలు, ఎటిడబ్ల్యూల ఓలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉంజల సేవ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక గవరపాలెం లోనున్న శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల శ203 వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు. అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి , వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న కాండ్రేగుల మురళీకృష్ణ చంద్రకళ దంపతులు , ఆలయ మండపంలో శ్రీ అన్నమాచార్య వాగ్దేయ వరద వ్యవస్థాపకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి బృంద సభ్యులచే కోలాటములు కీర్తనలు భక్తులు ఎంతగానో ఆకట్టుకున్నాయి . అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# హనుమాన్ శోభయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించిన అనకాపల్లి ఎంపీ

## అనకాపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించు శోభయాత్రను విజయవంతం చేయాలి అని పిలుపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయం లో పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్ చేతుల మీదుగా హనుమాన్ శోభాయాత్ర కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం శోభ యాత్ర కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆవిష్కరణ అనంతరం సి.ఎం రమేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా హిందు బంధువులు అందరు స్వచ్ఛందంగా రేపు పట్టణంలో జరుగు హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హనుమాన్ శోభాయాత్ర కమిటీ ప్రతినిధులు డాక్టర్ డిడి నాయుడు,మాఊరి జయప్రకాష్ కొండలరావు, ఆడారి కుమారస్వామి, నుదురుపాటి అప్పల నరసింహం (తాతాజీ), శృంగవరపు. శ్రీకాళహస్తి, ఏ సాయి ప్రదీప్ , పూజ్యం నాగబాబు మరియు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్ బజరంగ్దళ్ వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ జూనియర్ కాలేజీ అదనపు గదులు శంఖుస్థాపన



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** నాతవరం మండలం మర్రిపాలెంలో రూ.168.03 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతుల భవనాల కోసం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఏడాది కాలంలో నియోజకవర్గంలో రూ. 90 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నిధుల కేటాయింపుకు గౌరవ నేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ల సహకారం ఎంతో ఉన్నదన్నారు. ప్రతి ఏడాదికి రూ.100 కోట్ల చొప్పున నిధులు లభిస్తే, నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో అనుమతులు లేకుండానే మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టారని, అయితే ఆ కాలేజీని అలా వదిలిపెట్టకుండా కార్పొరేట్ సంస్థలతో చర్చించి పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటానని అన్నారు. నర్సీపట్నంలో డిగ్రీ కాలేజ్ మొదలుకొని ఇంజనీరింగ్ కాలేజ్ వరకు అన్ని తెలుగుదేశం పార్టీ హయాంలోనే వచ్చాయని అన్నారు. విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పీకర్ అయ్యన్న అన్నారు.నియోజకవర్గ ప్రజల దీవెనలతోనే గౌరవ స్పీకర్ పదవిలో సేవ చేసే అవకాశం లభించిందని, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.10 నెలల కాలంలో నాతవరం మండలానికి రూ.167 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక స్మశాన వాటిక నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మరిపాలెం పంచాయతీలో ఐదు సీసీ రోడ్లు కోటి 5 లక్షల రూపాయలతో పూర్తి చేసినట్లు తెలిపారు. నాతవరం మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ ద్వారా 167 వర్కులకు గాను సుమారు 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కస్తూరిబా పాఠశాల వద్ద వాడుక నీరు బయటకు వెళ్లకుండా పంచాయితీ నిధులతో డ్రైనేజీలు నిర్మించేందుకు ఎంపీడీవోను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కోండ్రు మరిడయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, ఎంపీటీసీ పోతల సత్యవతి, ఆర్డీవో వీవీ రమణ, ఎమ్మార్వో వేణుగోపాల్, ఎంపీడీవో శిరీష, ఎం.ఈ.ఓ వరహాలు బాబు, ప్రత్యేక అధికారి నాగశిరీష, కేజీబీవీ ఉపాధ్యాయులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా దినోత్సవ సందర్భంగా ర్యాలీ



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** జిమాడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జి మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి ఆధ్వర్యంలో చీమడుగులో ర్యాలీ నిర్వహించారు యొక్క ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ డానిశ్ ఆరోగ్య విస్తరణాధికారి నడిగట్ల ప్రకాష్ మరియు వైద్య సిబ్బంది ఆశలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

### అక్కడ చదువే ఓ పరువు!

# అదే కొలువు..!

**ఆంధ్ర విశ్వవిద్యాలయం**
**@ 100**
**26.04.1926**

అదిగదిగో..
సువిశాల
ఆంధ్రవిశ్వకళాపరిషత్తు..
అచ్చోట అణువణువునా
అక్షరాల మత్తు..
అక్కడ విద్యాభ్యాసం
భలే గమ్మత్తు...
అదంతా
చదువులమ్మ మహత్తు..!

అదెంత విశిష్ట ప్రాంగణం..
అక్కడెందరెందరు
విలక్షణ ఆచార్యులు..
ఎందరో మహానుభావులు
అందరికీ వందనమ్ములు..
డిగ్రీలే ఆ వాకిట
పంచిపెట్టే సొమ్ములు..
అవే మన ముంజేత
కలకాలం నిలిచి ఉండే
ఆభరణమ్ములు..!

ఇటు ఇన్ గేటు..
అటు ఔట్ గేటు...
వెనక మరో అందమైన వాకిలి
ఎటు నుంచి అడుగిడినా
అది వాగ్దేవి లోగిలి...
అక్కడ చదువే
నీతో చెట్టాపట్టా..
నిర్ణీత వ్యవధిలో
నీ చేత పట్టా...
జీవితంలో సక్సెస్సే
దాని లోగుట్టా..!

తిరుమలగిరిపై శిలలు
మహారుషులకు ప్రతిరూపాలు..
ఇక్కడ శిలలు సరస్వతమ్మ
తానుగా చెక్కిన శాసనాలు..
ఆమె కొలువు దీరి
ఉండే ఆసనాలు..
ప్రతి ఆకు కదలికలో అమ్మ..
ప్రాంగణంలో
స్వాగతం పలుకుతూ
ఆమె బొమ్మ!

ఆ మహావిద్యాలయం
రామలింగారెడ్డి రాసిన
కంచికి చేరని కట్టమంచి కథ..
శ్వేతవస్త్రాల
జాజిమల్లి సర్వేపల్లి
అట నుంచే చేరెను ఢిల్లీ..
వి ఎస్ కృష్ణ సారు..
ఎ ఎల్ నారాయణ మాస్టారు
బుల్లయ్య గారు..
ఎం ఆర్ అప్పారావు...
జస్టిస్ ఆవుల సాంబశివరావు
రామకృష్ణారావు..
కె వి రమణ..
గోపాలకృష్ణా రెడ్డి..
రాధాకృష్ణ..సింహాద్రి..
వేణుగోపాల రెడ్డి..
బీల సత్యనారాయణ..
నేటి ప్రసాదరెడ్డి
నిన్నటి రాజు..
ఎవరికి వారే
చదువుల మారాజులు..
నిర్వహణా తరాజులు..
మాన్యులు..అసమాన్యులు!

ఆ మహాసంస్థ ఉపకులపతి
స్థానం వాగ్దేవి సంస్థానం..
ఎన్నెన్నో గొప్ప విద్యాసంస్థల
నిజస్థానం..
దరణినే చుట్టేసిన పూర్వ విద్యార్థుల
విజయప్రస్థానం..!

ఏయూలో సీటా..
అది మామూలు మాటా..
ఆర్ట్స్...లా..ఇంజనీరింగ్..
ఫుల్లు స్వింగ్..
భవితకు నో డౌట్...
చుట్టేసినట్టే ఎర్త్
మొత్తానికి సీటు కొట్టావంటే
రుజువైనట్టే నీ వర్త్..
అక్కడ సీట్..
నీ ప్రతిభకు మానిక..
నీ ఘనతకు మాలిక..
భవితకు సూచిక..
చదువుల తల్లి
నీ నుదుటిన దిద్దే
పట్టాల తిలక...!

విద్యార్థులే కాదు మహామహులూ
పేరు ముందు డాక్టర్
కీర్తితో మెరిసి..
అవార్డుతో మురిసి..
వెరసి కళాప్రపూర్ణులై..
జీవితాన సంపూర్ణులై..!

**నేను సైతం**
**ఆంధ్ర విశ్వవిద్యాలయం**
**పూర్వ విద్యార్థినేనని గర్వంగా చెప్పుకునే..**
**ఎలిశెట్టి సురేష్ కుమార్**

# ఇంటర్‌లో తెలుగును కొనసాగించాలి



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):-** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ద్వితీయ భాషగా తెలుగు స్థానంలో సంస్కృతాన్ని పెట్టాలని భావిస్తున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యాపక బృందం శుక్రవారంనాడు తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్, డైరెక్టర్, సెక్రటరీ, శ్రీకృష్ణ ఆదిత్య, రీజనల్ జాయింట్ డైరెక్టర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.జయప్రదాబాయి కు ఒక వినతి పత్రాన్ని ఇచ్చినట్లు హెచ్సీయూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల మాతృభాషగా ఉన్న తెలుగును నిత్య వ్యవహారంలో ఒక భాగమని, ఇతర సబ్జెక్టుల వలె విజ్ఞానాన్ని అందించే ఒక సబ్జెక్టు అని అటువంటి తెలుగుని నిర్లక్ష్యపరిచే చర్యలు సరైనవి కాదని సంబంధిత అధికారులకు వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములుతో పాటు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య త్రివేణి వంగరి, డా.భూక్య తిరుపతి ఇతర అధ్యాపకులు వెళ్లి వినతి పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు.

# అన్నదానం చేయడం ఎంతో శ్రేష్ఠమైనది : ఎమ్మెల్యే వెలగపూడి సతీమణి సృజన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** అన్నదానం చేయడం, దాన్ని స్వీకరించడం ఎంతో శ్రేష్ఠ మైనదని విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు సతీమణి వెలగపూడి సృజన పేర్కొన్నారు. శనివారం నగరంలోని పెదవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భక్తుల ఆకలి తీర్చే అన్నదానం చేయడం, దాన్ని వారు స్వీకరించడం ఎంతో శ్రేష్ఠమైన దన్నారు. ఈ నెల 15వ తేదీ మంగళవారం నాడు జరిగిన శ్రీ కరక చెట్టు పోలమాంబ వార్షిక జాతర పండుగ ఘనంగా జరగడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వాహనాధికారిణి గాయత్రి, దేవస్థానం అర్చకులు శ్రీనివాస శర్మ, టీడీపి సీనియర్ నాయకుడు బైరెడ్డి పోతన రెడ్డి, 17వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు చిన్నపిల్లి నరేంద్రరెడ్డి, టీడీపి నాయకులు తారక్, చిన్నపిల్లి ఆనంద రెడ్డి, దేముడు బాబు, జ్యోతి తదితరులు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.

# ట్రైబల్ కాటేజీ పక్కన గడ్డ పోరంబోకు స్థలం లో భారీ ప్రాజెక్టు నిర్మాణాన్ని రద్దు చేయాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** అరకు వెళ్లి మండలం పెదలబుడు పంచాయతీ కంఠభౌన్స్ గుడ పరిధిలో గల సర్వే నెంబర్ 26 బి లో 33 కెవి పవర్ లైన్ విద్యుత్ తీగలు ఉన్నాయి.గడ్డ పోరంబోకు కాళి స్థలాన్ని అక్రమంగా అడ్డదారిలో చట్ట విరుద్ధంగా భారీ భవన నిర్మాణానికి జరుగుతున్న ఏర్పాట్లను నిలిపివేయాలని సిపిఎం పార్టీ మండల నాయకులు డిమాండ్ చేయడం జరుగుతుంది.గడ్డ పోరంబుకు స్థలంలో భారీ ఎత్తున నిర్మాణం జరుగుతున్న స్థలాన్ని పరిశీలించడం జరిగింది. గడ్డ పోరంబోకు స్థలంలో వ్యాపార సముదాయాలు నిర్మించి వ్యాపారం చేసుకోవడం చట్ట విరుద్ధమైనది . గడ్డ పోరం బోకు స్థలంలో భవన నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు సిపిఎం మండల నాయకులు కిల్లో జగనాదం, కొర్రా మగ్గన్న, కిలో సహదేవ్, పాంగి రామన్న తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ దాడిని ఖండించిన ముస్లిం సోదరులు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** చిన్న వాల్తేర్ మొహమ్మదియా మసీదులో శుక్రవారం ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు అందరూ ముక్త కంఠంతో పెహల్గాం, కాశ్మీర్ లో జరిగిన దారుణ మరణకాండను తీవ్రంగా ఖండించారు. అమరులైన వారికి ఘన నివాళులు అర్పిస్తు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు మరియు వారి కుటుంబ సభలుకు ప్రగడ సానుభూతిని తెలియ చేసారు. అనంతరం నల్ల బ్యాండ్ ను ధరించి తమ నిరసనను తెలియచేస్తు టెర్రరిజం నశించాలని దోషులను కఠినంగా శిక్షించాలని నినాదాలు ఇచ్చారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా

# మంచి నీరు ప్రజలకు అందించాలి




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** ప్రస్తుత వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా సురక్షితమైన త్రాగు నీరును ప్రజలకి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ఈ నారాయణ అన్నారు. శుక్రవారం ఆయన ఉద్దండపురం గ్రామాలను వాటర్ ప్రాజెక్ట్ ప్లాంట్ ను సందర్శించారు. ఇటీవల గ్రామంలోని పలువురు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని పలువురు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు, శుక్రవారం సిబ్బందితో కలిసి వాటర్ ప్రాజెక్ట్ వాటర్ గ్రిడ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలోని ఎక్కడా కూడా త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంచి నీరు ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతరం వాటర్ ప్లాంట్ సిబ్బందికి తమ సూచనలు సలహాలు ఇచ్చారు. గ్రామీణ నీటి సరఫరా సిబ్బంది కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిని శిరీష రాణి, ఆర్ బ్ల్యూ ఎస్ ఈ ఈ రామరాజు, డిప్యూటీ ఆనంద్, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈవోపీఆర్డి శ్రీను, జై వంశీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం

## పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు








**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** బుచ్చయ్యపేట మండలంలోని అప్పంపాలెం గ్రామానికి చెందిన చల్లపు వరలక్ష్మి ఇద్దరు ఆడ పిల్లలతో (తర్నికశ్రీ 8 సంవత్సరాలు, కుందన 6 సంవత్సరాలు) ఏప్రిల్ 24, 2025 గురువారం ఉదయం చల్లపు వరలక్ష్మి తన ఇద్దరు కుమార్తెలతో పాటు అనకాపల్లి ఆసుపత్రికి వెళ్తున్నట్లు చెప్పి అప్పంపాలెంలోని తన ఇంటి నుండి బయలుదేరింది. అప్పటి నుండి, వారి ఆచూకీ తెలియలేదు. బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్‌లో ఆమె భర్త శివ తప్పిపోయిన వ్యక్తి ఫిర్యాదు చేశారని ఏవైనా సమాచారం తెలిస్తే బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ 9440904211 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని ఎస్సై ఏ. శ్రీనివాసరావు తెలిపారు.

# బండారును కలిసిన జనసేన నాయకులు



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తిని జనసేన నాయకులు కలిసారు. శనివారం మాడుగుల శాసనసభ్యుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని వారి స్వగ్రామం వెన్నెల పాలెం లో మర్యాదపూర్వ తెలుసా. మాడుగుల మండల సమస్యల గురించి సత్యనారాయణమూర్తికి వివరించినట్లు మాడుగుల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గట్రెడ్డి శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు శివాజీ గట్రెడ్డి, దాసరి అచ్యుతరావు, అశోక్ దామరవుతూ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు రియల్ హీరోలు

### గంగపుత్రులకు ఎన్డియే ప్రభుత్వం అండగా ఉంటుంది : హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత

### మత్స్యకారులకు వేట నిషేధ భృతి రు 25.88 కోట్ల చెక్కును అందజేసిన చేసిన హెూం మంత్రి అనిత,జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** మత్స్యకారులు రియల్ హీరోలని. గంగపుత్రులకు ఎన్డియే ప్రభుత్వం అండగా ఉంటుంద ని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగాలపూడి అనిత అన్నారు. శనివారం నక్కపల్లి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మత్స్యకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటాం, అని హామీ ఇచ్చారు. 2004లో వేట నిషేధ భృతి కింద 30 కేజీల బియ్యం మాత్రమే ఇచ్చేవారని, 2014లో టీడీపీ ప్రభుత్వం భృతిని రూ.4,000కి పెంచినదని ఆమె గుర్తు చేశారు. ఇప్పుడు నిషేధ భృతి 10 వేల నుంచి 20,000, వేలకు పెంచిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దక్కుతుందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో మత్స్యకారుల అభివృద్ధి కోసం ఫించన్, తుఫాను రక్షిత భవనాలు, కమ్యూనిటీ హాల్స్, చేపల ఎండబెట్టే ఫ్లాట్ ఫాంలు, సబ్సిడీ ఇంధనం, వలలు, పడవలు వంటి పథకాలు అందించామన్నారు. అలాగే మత్స్యకారులకు 50 సంవత్సరాలకే ఫించన్ ఇస్తున్నామని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు అన్యాయం జరిగిందని విమర్శించారు. మత్స్యకార మహిళల కోసం అడ్డురోడ్డులో షెడ్ నిర్మాణం, మత్స్యకార పిల్లల కోసం త్వరలో జిల్లా కేంద్రం లో ఒక బి సి రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేస్తామని హెూం మంత్రి అనిత తెలిపారు

కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో మత్స్యకారుల వేట నిషేధ భృతి అర్హులైన ప్రతి ఒక్క మత్స్యకారునికి 20 వేల చొప్పున పరిహారం ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ మేరకు ఈనెల 15 నుంచి వేట నిషేధం అమలులోకి రాగా. వేట నిషేధ కాలంలో ఇచ్చే పరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 వేలకు పెంచిందని తెలిపారు, ప్రతి ఏటా ఏప్రిల్ – జూన్ మధ్య కాలంలో సముద్రంలో రెండు నెలలపాటు చేపల వేట నిషేధం అమలులో ఉంటుందన్మరు, జిల్లాలో నక్కపల్లి, పాయకరావు పేట, ఎస్.రాయవరం, రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాడ మండలాల్లో 12,644 మందిని అర్హులుగా గుర్తించమని వీరికి 25.288 కోట్ల రూపాయలు లబ్ధిదారులు ఖాతాల్లోకి నేరుగా జమ చెయ్యడం జరుగుతుందాని ఆమె తెలిపారు. మత్స్యకార భృతి పథకం కోసం జిల్లాలో ఒకే రోజున సామూహిక సర్వే చేయించాం. కర్ర తెప్పలకు ముగ్గురు, ఇంజిన్ తెప్పలకు ఆరుగురు చొప్పున లబ్దిదారులకు ఈ పథకం వర్తిస్తుంది. జిల్లాలో లబ్ధిదారులందరి ఖాతాల్లోకి నగదు జమ కానుందని. ఎవరికైనా ఖాతాల్లో నగదు జమకాకపోతే గ్రామ/ వార్డ్ సచివాలయాల్లో సంప్రదించాలి కలెక్టర్ తెలిపారు.

అనంతరం మత్స్యకారుల వేట నిషేధ భృతి 25,288 కోట్ల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన హెూం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ జిల్లా అధికారి పి. ప్రసాద్, నియోజకవర్గం ప్రత్యేక అధికారి మరియు డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచి దేవి, తహసీల్దార్ నరసింహ మూర్తి, ఎంపీడీఓ డి సీతారామరాజు, మండల అధ్యక్షులు కె వెంకటేష్, పి చిట్టిబాబు,ఎ అబద్దం మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయ ణ, జడ్పీటీసీలు, ఎంపీపీలు మత్స్యకార నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**నక్కపల్లి వారపు సంతను సందర్శించిన హెూం మంత్రి అనిత,కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఇటీవల చోటు చేసుకున్న అగ్నిప్రమాదం నేపథ్యంలో హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ వారపు సంతను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతు బజార్ తరహాలో షెడ్ల నిర్మాణం చేపట్టాలని, పక్కా సదుపాయాలు కల్పించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని హెూం మంత్రి అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# మైనారిటీ స్వయం ఉపాధి పథకం కోసం దరఖాస్తుల ఆహ్వానం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ మరియు క్రిస్టియన్ మైనారిటీ కార్పోరేషన్ ద్వారా విశాఖపట్నం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలలో నివసించే ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, భౌద్ధులు, జైనులు మరియు పార్శీకులకు స్వయం ఉపాధి పథకం క్రింద ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుంది. ఈ పథకం క్రింద, మైనారిటీ చెందిన వారికి రూ. 1.00 లక్ష నుండి 8.00 లక్షల వరకు, మరియు క్రైస్తవ మైనారిటీ చెందిన వారికి రూ. 1.00 లక్ష నుండి 5.00 లక్షల వరకు దరఖాస్తుచేసుకొని ఎంపిక అయిన వారికి 50% సబ్సిడీ మంజూరు చేయబడుతుందని మైనారిటీ మరియు క్రిస్టియన్ మైనారిటీస్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షామ్ సున్నీసా బే తెలియజేశారు

**దరఖాస్తు ప్రక్రియ:**

అర్హత కలిగిన వ్యక్తులు తమ వివరాలను (https://apobmms.apcfss.in) వెబ్సైట్ ద్వారా 25.05.2025 తేదీకి లోపు నమోదు చేసుకోవాలి. మైనారిటీ వారు: ముస్లింలు? BC-E కేటగరీలో ఇతర మైనారిటీలు (సిక్కులు, భౌద్ధులు, జైనులు, పార్శీకులు) OC కేటగరీలో క్రైస్తవులు BC-C కేటగరీలో ఇతర క్రైస్తవులు OC కేటగరీలో నమోదు చేయాలి.

**అర్హత ప్రమాణాలు:**

1.దరఖాస్తుదారు ఆంధ్ర ప్రదేశ్ పౌరుడు అయి ఉండాలి.

2.మైనారిటీ కి(ముస్లిం, క్రైస్తవ, సిక్కు, భౌద్ధ, జైన, పార్శీక) చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు.

3.గత 5 సంవత్సరాలలో రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వాల నుండి ఏవైనా రాయితీలు లేదా సబ్సిడీలు పొందకూడదు.

4.వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి.

5.ఆదాయ పరిమితి:- గ్రామీణ ప్రాంతాలు: రూ. 1,50,000/- సంవత్సరానికి - పట్టణ ప్రాంతాలు:రూ. 2,00,000/- సంవత్సరానికి.

**సమర్పించాల్సిన పత్రాలు:**

1.కుల ధృవపత్రం:- ముస్లింలకు తహసీల్దారు జారీ చేసిన BC-E సర్టిఫికేట్.

క్రైస్తవులకు తహసీల్దారు జారీ చేసిన BC-C సర్టిఫికేట్ లేదా పదవ తరగతి టి.సి. లో "ఇండియన్ క్రిస్టియన్" పేరుతో ఉన్న ధృవపత్రం. – ఇతర మైనారిటీ/క్రైస్తవ వారు OC సర్టిఫికేట్ మరియు క్రైస్తవులకు బాప్టిజం సర్టిఫికేట్ ఉండవలెను. 2.ఆధార్ కార్డు (జిరాక్స్ కాపీ).

3.చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ (మోటారు వాహన పథకానికి మాత్రమే).

4.ఆదాయ ధృవీకరణ పత్రం ( మీసేవా ద్వారా జారీ చేయబడినది).

5.బ్యాంక్ పాస్ పుస్తకం మొదటి పేజీ కాపీ (ఫోటోతో సహా).


6.నివాస ధృవపత్రం (ఆధార్/ ఓటర్ ఐడి/ రేషన్ కార్డ్).

7.రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు.

ఇతర వివరాలకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మైనారిటీ మరియు క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ వారిని ఫోన్ నెంబర్లు: 0891-2502271/ 98499 01159, 9441716209, 9100245438 ద్వారా గాని

చిరునామా: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మైనారిటీ మరియు క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్, డా. దీన్ షాదీఖాన్, పాత పోస్ట్ ఆఫీసు, విశాఖపట్నం. కార్యాలయంలో గాని సంప్రదించవచ్చును.

# మత్స్యకారులకు బాసటగా చంద్రబాబు... మాజీ ఎమ్మెల్సీ బుద్ధ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఎన్నికలకు ముందు కూటమి పార్టీ తరఫున చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం తరఫున ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు బాసటగా నిలుస్తున్నారని, సముద్రాన్ని నమ్ముకున్నా మత్స్యకారుల కుటుంబాల జీవనోపాధి కోసం ఈరోజు శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకానికి గంగ పుత్రులు వేట నిషేధకాల భృతి పంపిణీ 258 కోట్లు నేరుగా లబ్ధిదారులు ఖాతాలో 20000 చొప్పున జమ చేస్తున్నారని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలియజేశారు. జగన్ మోహన్ రెడ్డి ఎందుకు జగన్ రెడ్డి గల్లాపెట్టి కాళీ చేసినప్పటికీ తనకున్న మేధాశక్తితో తో పరిపాలన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనిస్తూ, సమాంతరంగా సంక్షేమ కార్యక్రమాల్ని ఇతో దికమైన నిధులు విడుదల చేస్తూ బడుగు బలహీన వర్గాల కుటుంబాలను ఆదుకుంటు న్నారని నాగ జగదీష్ అన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు రెండు నెలల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలములో మత్స్యకార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతి 10,000 నుండి 20000 కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న దార్శినికుడు నారా చంద్రబాబునాయుడు అని నాగ జగదీష్ అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, మత్స్యకారులకు ప్రభుత్వం తరఫున ప్రతి నెల 68,396 కుటుంబాలకు పెన్షన్లు ఇస్తున్నారని, చేపల వేట సమయంలో మరణిస్తే 10 లక్షల పరిహారం చెల్లిస్తున్నారని, ఇప్పటికే మరణించిన 63 మంది కుటుంబాలకు సాయం అందించారని, త్వరలో మరో 80 కుటుంబాలకు 8 కోట్లు నిధులు కేటాయించారని, వేటకు వెళ్లే పడవలకు 3000 లీటర్లు మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున సబ్సిడీగా డీజీలకు తొమ్మిది రూపాయలు చెల్లిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు.

# నూకాంబిక అమ్మవారి ఘటాల ఊరేగింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్త అమావాస్య, రాష్ట్ర జాతర మహెూత్సవాల్లో భాగంగా అనకాపల్లి ప్రజలందరికీ శ్రీ నూకాలమ్మ పండగ చేసుకునే అవకాశం కల్పించే విధంగా శాసన సభ్యులు కొణతాల దేవస్థానం తరపున మహిళలందరికీ ఘటాలతో ఊరేగింపు జరుపుకునే అవకాశం కల్పించారు. దీంతో పట్టణమంతా పండగ వాతావరణం నెలకొంది .శనివారం అమ్మవారి నెల పండుగ జాతర సందర్భంగా పట్టణములో వేల్పుల వీధి మహిళలు ఘటాలతో పట్టణములో పురవీధు లో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంది.. ఘట్టాలతో వచ్చిన మహిళలకు ఆలయం వద్ద స్వాగతం పలికిన. ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరేసతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు,మజ్జి శ్రీనివాసరావు కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , కోటమి నాయకులు, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలుగా మైనర్లు..!!

- పెద్ద మదినలో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వాకం..!!
- మైనర్ పిల్లలు తో ఉపాధి హామీ పనులా..?!!..




**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని పెదమదీనా గ్రామం లో ఎన్ఆర్ జీఎస్ ఉపాధి హామీ పనుల ఫీల్డ్ అసిస్టెంట్లు, విఆర్పి లు ఆడిందే ఆట పాడిందే పాటగా ఇష్టరాజ్యము గా వ్యవహరిస్తున్నారు. ఉపాధి కూలీ లకు ఇటీవల మొబైల్ పేస్ యాప్ ద్వారా మచ్చర్లు వేసే విధానం వచ్చినప్పటికి అర్హులు కు కాదని 18 సంవత్సరాలు నిండని పిల్లలు తో ఉపాధి హామీ పనులు చేయించడం మండలంలో చర్చంశనీయంగా మారింది. ఎంపీడీఓ, ఏపీఓ పర్యవేక్షణలో జరిగే ఉపాధి హామీ పనులు క్షేత్ర స్థాయి సిబ్బంది అయిన టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, విఆర్పి లు వారికి నచ్చినట్లు జాబ్ కార్డు లేక పోయిన మైనర్ పిల్లలకు ఏ జాబ్ కార్డు, పేస్ యాప్ ఉపయోగించి మచ్చర్లు వేస్తున్నరన్నది అంతు చిక్కని రహస్యం గా మారింది. ఎంపీడీఓ, ఏపీఓ పర్యవేక్షణ లోపం తో ఉపాధి పనులు లో అవినీతి రాజ్యమేలుతుందని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర స్థాయి లో ఆరోపణలు గుప్పిస్తున్నారు. పెద మదీనా ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవకతవకలు పై ఉపాధి హామీ ఏపీడి, డ్వామా పీడీ లు స్పందించి అవకతవకలు కు పాల్పడుతున్న క్షేత్ర స్థాయి సిబ్బంది పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన చింతకాయల పద్మావతి



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న డ్రైనేజ్ కాలువకు 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ప్రత్యేక చొరవతో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు రూ 26 లక్షలు మంజూరు చేయించారు. ఇటీవల కాలంలో ఈ కాలువ అభివృద్ధి పనులకు అట్టహాసంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ప్రారంభమైన అభివృద్ధి పనులను కౌన్సిలర్ పద్మావతి శనివారం స్వయంగా పరిశీలించారు. పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆమె ఆదేశించి, అవసరమైన పలు సూచనలు చేశారు. కాలువ పనులు ప్రజలకు ఉపయుక్తంగా, శాశ్వత పరిష్కారంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు, వార్డు నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ నాగ భూషణంకు బెస్ట్ ఎచీవ్మెంట్ అవార్డు అందజేసిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం ఆర్ డబ్ల్యూ ఎస్ (గ్రామీణ నీటి సరఫరా) అసిస్టెంట్ ఇంజినీర్ ఆరుగుల నాగ భూషణంకు బెస్ట్ ఎచీవ్మెంట్ అవార్డు లభించింది. గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో డిప్యూటీ సిఎం, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎఇ నాగ భూషణంకు ఈ బెస్ట్ ఎచీవ్మెంట్ అవార్డును అందజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గానూ నాగ భూషణంను అభినందించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నుంచి బెస్ట్ ఎచీవ్మెంట్ అవార్డు అందుకున్న ఆర్ డబ్ల్యూ ఎస్ ఎఇ నాగ భూషణంను పలువురు ప్రజాప్రతినిధులు, సహచర ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.






# వారికంటే ఐపీఎల్‌లో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్ భత్యమే ఎక్కువ: సునీల్ గావస్కర్



**ఇంటర్నెట్ డెస్క్:** భారత జట్టుకు ఎంపిక కావాలంటే ఇప్పుడు సులువైన మార్గం ఐపీఎల్ ఒకప్పుడు దేశవాళీ క్రికెట్‌లో మంచి ఆటతీరు కనబరిస్తే తక్కున అవకాశాలు వచ్చేవి. ఇప్పుడైతే ఐపీఎల్‌లో నిలకడగా ఆడుతున్నాడా? లేదా? అనేది మేనేజ్‌మెంట్ చూస్తుందనడంలో సందేహం లేదు. అలాగని రంజీల్లో ఆడేవారికి విలువ లేదా? అంటే ఉంది కానీ ఐపీఎల్‌తో పోలిస్తే అవకాశాలపరంగానే కాకుండా జీతభత్యాల్లోనూ వ్యత్యాసం ఉందనేది మాజీ క్రికెటర్ల అభిప్రాయం. ఈ అంశంపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తన విశ్లేషణను వెల్లడించాడు.

"పెద్దగా పరిచయం లేని క్రికెటర్ కూడా ఐపీఎల్‌లో ఒక్క మంచి ఇన్నింగ్స్ ఆడినా చాలు గొప్ప గౌరవం అందుకొంటాడు. అదే జాతీయ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీలో ఎంత రాణించినా కనీసం హెడ్‌లైన్స్‌లోనూ కనిపించడు. ఐపీఎల్‌లో అలా కాదు. ఇప్పటికే ఎన్నో సందర్భాలను మనం చూశాం. సీజన్‌లో ఒకటి లేదా రెండు మ్యాచుల్లో దూకుడుగా ఆడితే అతడి పేరు మారుమోగిపోతుంది. కెరీర్ మొత్తం రంజీ ట్రోఫీ ఆడినా అది సాధ్యం కాదు. ఐపీఎల్‌కున్న భారీ ఆదరణే దీనికి కారణం. బ్రాడ్‌కాస్ట్‌పరంగానూ స్పాన్సర్‌షిప్ హక్కులు రూ.కోట్లలో ఉంటాయి. ఐపీఎల్ కంటే ఎక్కువగా దేశవాళీలో ఆడే వారికి ఇది పెద్దగా రుచించని వాస్తవం. రంజీ ట్రోఫీ, విజయ్ హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ సీజన్‌లు అన్నీ కలిపి ఆడినా.. ఐపీఎల్‌లో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌కు వచ్చే కనీస మొత్తం రూ.30 లక్షలకు దరిదాపుల్లో ఉండదు. ఈ అసమానతను తగ్గించాల్సిన అవసరం బీసీసీఐతోపాటు అన్ని రాష్ట్రాల క్రికెట్ బోర్డులపై ఉంది. ఇప్పటికే ముంబయి తమ రంజీ ప్లేయర్లకు బీసీసీఐతో సమానంగా చెల్లింపులు చేస్తోంది" అని గావస్కర్ వెల్లడించాడు.

ప్రస్తుతం స్టార్లుగా మారిన బుమ్రా, హార్దిక్, సిరాజ్, యశస్వి, కేఎల్ రాహుల్, చాహల్.. ఇలా చాలామంది జాతీయజట్టుకు ఎంపికైనవారే. తాజాగా 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ రూ.1.1 కోట్ల ప్యాకేజీని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

## పాక్‌తో క్రికెట్ సంబంధాలన్నింటినీ తెంచుకోవాలి: సౌరభ్ గంగూలీ



**ఇంటర్నెట్ డెస్క్:** 2008 తర్వాత పాకిస్థాన్‌కు టీమ్‌ఇండియా వెళ్లని సంగతి తెలిసిందే. చివరిసారిగా 2012 - 13లో భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరిగింది. అప్పట్నుంచి కేవలం తటస్థ వేదికల్లోనే తలపడుతూ వస్తున్నాయి. ఇప్పుడు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడొద్దనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ వ్యాఖ్యలకు భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ మద్దతు తెలిపాడు. ఇక నుంచి పాక్‌తో ఎలాంటి క్రికెట్ ఆడొద్దని బీసీసీఐకి విజ్ఞప్తి చేశాడు.

"వందశాతం అంగీకరిస్తా. పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలను తెంచుకోవాలి. అది జరిగి తీరాలి. తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం తమాషా కాదు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదు" అని గంగూలీ వ్యాఖ్యానించాడు.

## అల్లు అర్జున్ సరసన మృణాల్?



కథానాయకుడు అల్లు అర్జున్) త్వరలో తన కొత్త చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఆయన నటిస్తున్న ఈ 22వ సినిమాకి అట్లీ ) దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఇందులో కథ రీత్యా ముగ్గురు కథానాయికలు కనిపించనున్నట్లు తెలుస్తోంది. కాగా, అందులో ఓ పాత్ర కోసం మృణాల్ ఠాకూర్‌ను) రంగంలోకి దించనున్నారని సమాచారం. ఇప్పటికే ఆమెతో కథా చర్చలు పూర్తయ్యాయని.. ఇటీవలే తను లుక్ టెస్ట్‌లోనూ పాల్గొందని తెలుస్తోంది. మరోవైపు మిగిలిన రెండు నాయికా పాత్రల కోసం జాన్వీ కపూర్, దీపికా పదుకొణె ) పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే జాన్వీతో చర్చలు పూర్తయ్యాయని.. దీపికతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యమున్న కథతో రూపొందుతున్న చిత్రమిది. సమాంతర ప్రపంచం, పునర్జన్మ కాన్సెప్ట్ ఈ కథలో మిళితమై ఉండనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇది ఈ ఏడాది ద్వితీయార్ధంలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

## వారి విడాకులు.. ఆ సమయంలో జీవితపాఠం నేర్చుకున్నా: శ్రుతి హాసన్



**ఇంటర్నెట్ డెస్క్:** కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నటి శ్రుతి హాసన్ . సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీకి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు.

"నేను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను" అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ ), సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే.

ప్రస్తుతం శ్రుతి 'కూలీ' సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు. నాగార్జున, ఉపేంద్ర తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతో ఇది ముస్తాబవుతోంది. ఆగస్టు 14న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

## నెట్ ఫ్లిక్స్ ఆ విషయంలో సారీ చెప్పింది: ఊర్వశీ రౌతేలా



**ఇంటర్నెట్‌డెస్క్:** బాలకృష్ణ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం 'డాకు మహారాజ్' ఇందులో నటించి ప్రేక్షకులను అలరించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా). ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన పోస్టర్‌పై ఊర్వశీ రౌతేలా ఫొటో లేకపోవడం అప్పట్లో చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ తమ టీమ్‌కు సారీ చెప్పిందన్నారు.

యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా 'డాకు మహారాజ్' తెరకెక్కింది. బాబీ దర్శకుడు. సంక్రాంతి కానుకగా ఇది విడుదలై బాక్సాఫీస్ వద్ద ఉత్తమ ప్రదర్శన కనబరిచింది. ఇందులో పోలీస్ పాత్రలో కనిపించారు ఊర్వశీ రౌతేలా. 'దబిడి దిబిడి' అనే సాంగ్ కోసం కూడా ఆమె వర్క్ చేశారు. ఈ పాట అంతటా వైరల్ అయింది. 'డాకు మహారాజ్' విడుదలయ్యాక నార్త్‌లో పలు ఇంటర్వ్యూలో ఊర్వశీ పాల్గొన్నారు. ఇందులో తాను టాప్ నటినని గొప్పలు చెప్పారు. అదే సమయంలో జరిగిన సైఫ్ అలీఖాన్‌పై దాడిని ఉద్దేశించి ఆమెను ప్రశ్నించగా.. తాను ధరించిన ఖరీదైన ఆభరణాల గురించి బదులిచ్చారు. ఆమె చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నెటిజన్లు ఆమె తీరును తప్పుపట్టారు. ఈక్రమంలోనే విడుదలైన 'డాకు మహారాజ్' ఓటీటీ పోస్టర్‌పై కావాలనే నెట్‌ఫ్లిక్స్ ఆమె ఫొటోను తొలగించిందని మాట్లాడుకున్నారు.

# విశాఖ యువకుడు అద్భుతం

- ట్రైలర్ మేకింగ్ లో దేశంలో 6 వ స్థానం
- తెలుగు రాష్ట్రా ల నుంచి ఒకే ఒక్కడు
- 30 న ముంబయి లో అవార్డు స్వీకరణ
- భారత్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ మే ఒకటి నుంచి నాలుగు వరకు ముంబాయిలో జరగనుంది ఈ సదస్సుని మినిస్ట్రీ ఆఫ్ బ్రాడ్కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వివిధ కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో భాగంగా ట్రైలర్ మేకింగ్ క్యాటగిరిలో విశాఖకు చెందిన నిష్ఠల అన్వేష్ టాప్ 20లో ఆరో స్థానాన్ని దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో అన్వేష్ మాట్లాడుతూ యూట్యూబర్లు, కంటెంట్ క్రియేటర్స్ ను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు ముఖ్యంగా సినీ పరిశ్రమలో ప్రముఖులతో సినీ పరిశ్రమపై ఆసక్తి ఉన్న ఔత్సాహిక కళాకారులకు సాంకేతిక నిపుణులకు కలిపేందుకు వీలుగా ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు గన్స్ అండ్ గులాబీ అనే వెబ్ సిరీస్ కు తాను ట్రైలర్ రూపొందించానని దానికిగాను ఆరవ స్థానం దక్కిందన్నారు.. ఈ నెల 30 న ముంబయి లో అవార్డు లు ప్రధాన ము చేస్తా రన్నారు.. ఈ వేదికను తాను సద్వినియోగపరచుకుంటానని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ ఏడాది నుంచి ప్రతి ఏటా ఈ కార్యక్రమం భారత ప్రభుత్వం నిర్వహిస్తుందని ఔత్సాహికులు అందరూ ఈ వేదికను వినియోగించుకోవాలని ఆకాంక్షించారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ మన మిత్రుడు, సీనియర్ జర్నలిస్టు మణిశర్మ తనయుడు అన్వేష్ ఈ ఘనత సాధించడం మన జర్నలిస్ట్ కుటుంబాల అందరికీ గర్వకారణం అన్నారు ప్రపంచవ్యాప్తంగా నాలుగు వేల ఎంట్రీలు వస్తే అన్వేష్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్కడే కావడం అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో ముగ్గురిలో ఒకడు కావడం, సదస్సు ఎంపిక కావడం, ఈ ఘనత సాధించడం విశాఖకే గర్వకారణం అన్నారు.. సదస్సు నుంచి తిరిగి వచ్చిన తర్వాత తానే స్వయంగా మరో అభినందన సభ ఏర్పాటు చేస్తానని చెప్పారు కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు మణిశర్మ మాట్లాడుతూ నా కొడుకు అన్వేష్ కి ఇది ఒక మంచి అవకాశం అని విధిగా తన లక్ష్యం సాధించేందుకు ఈ సదస్సును వినియోగించుకోవాలని అభిప్రాయపడ్డారు ఈ ఈ పోటీల్లో ఈ సినిమా ట్రైలర్ మేకింగ్ క్యాటగిరీని ఐ ఎన్ పి ఆర్ నెట్ ఫిక్స్ తో సంయుక్తంగా నిర్వహించిందని అన్వేష్ సాధించిన ఘనత మేరకు నెట్ ఫ్లిక్స్ కు ఆథరైజ్ ఎడిటర్ సర్టిఫికెట్ దక్కుతుందని పేర్కొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న అన్వేష్ కుటుంబ మిత్రులు అధికారుల రవి శాస్త్రి మాట్లాడుతూ చిన్నతనం నుంచే అన్వేష్ తనకు తెలుసని డ్రాయింగ్ పై ఉన్న మక్కువ కారణంగా తన తండ్రి మణిశర్మ గుర్తించి మల్టీ మీడియా కోర్స్ లో చేర్పించడం జరిగిందన్నారు తల్లిదండ్రులు పిల్లల అభీష్టం మేరకు నడుచుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్యక్రమంలో దీపక్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవ సమారంభం

- ఘనంగా ఏయు శతాబ్ది సంవత్సర వేడుకలు ప్రారంభం
- జయహో ఏయు నినాదాలతో హోరెత్తిన సాగరతీరం
- విశ్వానికే మణిహారం ఆంధ్ర విశ్వవిద్యాలయం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం సాగర తీరంలో కాళీమాత ఆలయం వద్ద నుంచి ఏయు కన్వెన్షన్ సెంటర్ వరకు వాకతాన్ కార్యక్రమం నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య జి. పీ రాజశేఖర్ ఏయూ అధికారులు, పూర్వ ఉపకులపతులతో కలసి ప్రారంభించారు. విద్యార్థుల జయ జయ ద్వానాలతో.... జయహో ఏయు నినాదాలతో... సాగర తీరం హోరెత్తింది. వందలాది మంది విద్యార్థులు, ఆచార్యులు, సిబ్బంది తరలిరాగా ఏయు కన్వెన్షన్ సెంటర్ వరకు ర్యాలీ కన్నుల పండుగగా సాగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయ విశిష్టతను దాటే విధంగా విద్యార్థులు నినాదాలు ఇస్తూ, ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. అనంతరం ఏయు కన్వెన్షన్ సెంటర్ వద్ద విద్యార్థులను ఉద్దేశించి ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా విశ్వ కళామతల్లి ఆవిర్భవించిందని చెప్పారు. విశ్వ కళామతల్లి ప్రాంగణంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో మున్ముందుకు వెళ్లే విధంగా నిరంతరం పనిచేయాలని

పిలుపునిచ్చారు. దీనిని ప్రతిజ్ఞగా స్వీకరించి అవిశ్రాంతంగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మరెంతో ప్రగతిని, అభ్యున్నతిని సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి, భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే దిశగా పనితీరు చూపుతూ, ప్రగతి సాధించాలని ఈ దిశగా సమిష్టిగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏడాది మొత్తం విభిన్న విద్య, సాంకేతిక, అవుట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రకటించారు. వచ్చే సంవత్సరం ఇదే రోజున ఘనంగా శతాబ్ది ఉత్సవ వేడుకలను నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ. ఎన్ ధనుంజయ రావు, పూర్వ ఉపకులపతులు ఆచార్య వి బాల మోహన్ దాస్, బీలా సత్యనారాయణ, జి.ఎస్.ఎన్ రాజు, వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, ఆర్.సుదర్శన రావు, రామకృష్ణారావు, ఏయు పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ కె.వి.వి రావు, ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్, పెద్ద సంఖ్యలో ఆచార్యులు, పరిశోధకులు విద్యార్థులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింధూ నుంచి చుక్క నీరూ పోనివ్వం




**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్ మధ్య పూర్తిగా క్షీణించిన దౌత్య సంబంధాలు రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తున్నాయి. సింధూ జలాల నుంచి చుక్క నీరు కూడా పాక్ భూభాగానికి వెళ్లనివ్వరాదని నిర్ణయించిన భారత ప్రభుత్వం...ఆ దేశ ప్రజలకు జారీచేసే 14 రకాల వీసాలను రద్దు చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఆ వీసాలపై వచ్చిన వారందరూ ఆదివారంలోగా దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. మరోవైపు పహల్గాంలో పాశవిక దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భద్రతా దళాలు వేటను ముమ్మరం చేశాయి. జమ్మూకశ్మీర్‌లోని బాందీపొరాలో నిషేధిత లష్కరే తయ్యిబా టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని హతమార్చాయి. నియంత్రణ రేఖ వెంట పాక్ సైనికులు గురువారం రాత్రి కాల్పులకు తెగబడగా భారత సైన్యం దీటుగా తిప్పికొట్టింది.

**సింధూ పరీవాహక వ్యవస్థలో భాగంగా రియాసీ వద్దనున్న ఆనకట్ట**

**సింధూ జలాల కట్టడిపై భారీ వ్యూహం**

సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోన్న పాకిస్థాన్‌కు సింధూ జలాలు ఒక్క చుక్క కూడా పోకుండా కట్టడి చేసేందుకు భారీ వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ వెల్లడించారు. హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం దిల్లీలో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశం అనంతరం పాటిల్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'పాకిస్థాన్ పట్ల వ్యవహరించాల్సిన తీరుపై ప్రధాని మోదీ అనేక ఆదేశాలిచ్చారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత నిర్ణయాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగానే సమావేశం నిర్వహించాం. హోం మంత్రి అమిత్ షా అనేక సూచనలు చేశారు' అని పాటిల్ తెలిపారు. సీనియర్ మంత్రులతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ భేటీకి హాజరయ్యారు.

**ఒప్పందం నిలిపివేతపై పాక్‌కు లేఖ**



సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని పాకిస్థాన్‌కు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలియజేసింది. జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ శుక్రవారం పాక్ అధికారి సయీద్ అలీ ముర్తుజాకు ఈ మేరకు లేఖ పంపారు. "ఏ ఒప్పందాన్నైనా నిజాయతీగా గౌరవించడం ప్రాథమిక బాధ్యత. కానీ జమ్మూకశ్మీర్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని కొనసాగిస్తోంది. ఈ భద్రతాపరమైన అనిశ్చితులు మా హక్కులను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్నాయి. అందుకే సింధూ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నాం" అని భారత్ లేఖలో పేర్కొంది. మరోవైపు పాకిస్థాన్ తమ దేశంలో చేపట్టిన వివాదాస్పద కెనాల్స్ ప్రాజెక్టును నిలిపివేయాలని నిర్ణయించింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని ఎడారి ప్రాంతానికి సాగునీటిని అందించే ఉద్దేశంతో ఫిబ్రవరిలో ఈ ప్రాజెక్టును చేపట్టారు. అయితే, సింధ్ ప్రావిన్స్ నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అధికార కూటమిలోని భాగస్వామ్య పార్టీల నుంచీ ప్రతిఘటన ఎదురైంది. సింధూ జలాలపై భారత ప్రభుత్వ నిర్ణయంతో ఈ ప్రాజెక్టుపై పాక్ వెనక్కు తగ్గింది.

**ఆ వీసాలన్నీ రద్దు**

పాకిస్థానీలకు జారీ చేసే 14 రకాల వీసాలను రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో...వ్యాపారం, సమావేశాలు, యాత్రలు, పాత్రికేయం, సినిమా, పర్వతారోహణ, చదువులు, బృంద పర్యాటకం, సందర్శన తదితర అవసరాల కోసం జారీ చేసిన వీసాలు ఉన్నాయి. ఈ వీసాలతో వచ్చిన వారందరూ ఆదివారంలోగా భారత్‌ను వీడి వెళ్లాల్సి ఉంటుంది. గతంలో సార్క్ వీసా మినహాయింపు పథకం కింద చాలా మంది పాకిస్థానీలకు భారత్‌లో పర్యటించే అవకాశం కల్పించారు. ఆ వీసాలను రద్దు చేస్తూ స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు శుక్రవారంతో ముగిసింది. మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఈ నెల 29వ తేదీ వరకు గడువు ఉంది. హోంశాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం పాకిస్థానీలకు కొత్త వీసాలను జారీ చేయరు.

**పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు**

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలోని పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు చేసినట్లు భారత ప్రభుత్వ ఉన్నతాధికారులు వెల్లడించారు. సెలవులపై వెళ్లిన జవాన్లు వెంటనే రిపోర్ట్ చేయాలన్న ఆదేశాలు వెళ్లాయి. జమ్మూకశ్మీర్ పరిస్థితులపై అన్ని మిలిటరీ విభాగాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అక్కడి భద్రతా పరిస్థితులను ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీ కూడా పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com